విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శనివారం 02 ఆగస్టు 2025 8 పేజీలు

ద్వితీయ మహాసభలు దిగ్విజయం

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : జిల్లాలో పారిశ్రామిక వాడగా పేరొందిన జగ్గయ్యపేటలో భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్టీఆర్ జిల్లా ద్వితీయ మహాసభలు అత్యంత దిగ్విజయంగా శుక్రవారం జరిగాయి. పార్టీ కార్యలయం వద్ద ఏర్పాటు చేసిన పార్టీ సీనియర్ నాయకుడు మహ్మమద్ మంజూర్ స్మారక స్థూపాన్ని పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలోని పిల్లలమర్రి భవన్ నుండి బలుసుపాడు సెంటర్ వరకు నాయకులు, కార్యకర్తలు ఎర్రజెండాలు, బ్యానర్లు చేతపట్టుకుని, పార్టీ నినాదాలతోను డప్పు కళాకారుల వాయిద్యాల నడమ నిర్వహించిన భారీ ప్రదర్శన పార్టీ పూర్వ వైభవాన్ని గుర్తు చేసింది. అనంతరం సూర్యదేవర నాగేశ్వరరావు సభా ప్రాంగణంలో జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అధ్యక్షతన జరిగిన సభలో కే రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, అక్కినేని వనజ తదితరులు దేశ, రాష్ట్ర రాజకీయ పరిణామాలుపై సుదీర్ఘంగా ప్రసంగించారు. అనంతరం దోనేపూడి శంకర్ మాట్లాడుతూ జగ్గయ్యపేట సహజ సంపద, సున్నపురాయి నిక్షేపాలు ఉన్న ప్రాంతమని ఇటువంటి ప్రాంతాన్ని స్వార్ధ ప్రయోజనాలు లక్ష్యంగా పాలకులు దోసేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలకు చెందవలసిన సహజ సంపదను మన చినబాబు ఆదేశాలతో పొరుగురాష్ట్రమైన తెలంగాణకు తరలిపోతుందన్నారు. పార్టీలు వైరైన ఆర్థిక లావాదేవీలకు అందరు ఒక్కటవుతున్నారని, ఎటువంటి నిబంధనలు లేకుండా కేటీఆర్ నిర్మాణ సంస్థ కోసం యదేచ్ఛగా ఇసుకను తోడేస్తున్నారని ఆరోపించారు. అమరావతి రాజధాని నిర్మాణానికి, పేద ప్రజల ఇళ్లు నిర్మాణానికి మన సహజవనరులను ఉపయోగిస్తే ఎటువంటి ఇబ్బంది లేదని, రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలు కోసం ఇసుకను తరలించడం సహించబోమని హెచ్చరించారు. మన ప్రజలకు చెందవలసిన సహజ సంపద లను పోరాటాలు చేసి ఖచ్చితంగా కాపాడుకుంటామని ప్రకటించారు. కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి వర్గసభ్యులు సీహెచ్ కోటేశ్వరరావు, పార్టీ నగర కార్యదర్శి జి కోటేశ్వర రావు, కృష్ణాజిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు, మహిళా సమాఖ్య రాష్ట్ర

మిగతా 2 లో ...

- పారిశ్రామికవాడలో ఎర్ర జెండా రెపరెపలు...
- పట్టణ రహదారుల్లో నాయకులు, కార్యకర్తలు భారీ ప్రదర్శన
- పార్టీ పూర్వవైభవానికి పునరకింతం
- చినబాబు ప్రోత్సాహంతో తరలిపోతున్న సహజవనరులు
- జగ్గయ్యపేట మహాసభల్లో దోనేపూడి శంకర్ ఆవేదన

బలవంతంగా స్మార్ట్ మీటర్లు
బిగిస్తే తిరగబడండి : జంగాల

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : స్మార్ట్ మీటర్లను బిగించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఉందని, బలవంతంగా మీటర్లు బిగిస్తే తిరగబడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో గుంటూరు నగరంలోని శారదా కాలనీ, వెంగళరావు నగర్, బొంగరాలబీడు, అశోక్‌నగర్, దేవాపురం, కోబాల్‌పేట, బ్రాడీపేట తదితర ప్రాంతాలలో ప్రజా అవగాహన ర్యాలీలు గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు నిర్వహించారు. సీపీఐ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఈ నెల 5న లిబర్టీ థియేటర్ ఎదురుగా ఉన్న విద్యుత్ కేంద్రం వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. గుంటూరు నగరంలో ఉన్న అన్ని ప్రాంతాలలో ప్రజలను కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న గౌతమ్ ఆదాని అనుకూల విధానాలను ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సీఐటీయూ నగర కార్యదర్శి ముత్యాలరావు మాట్లాడుతూ విద్యుత్ శాఖ అధికారులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ బలవంతంగా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని, దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు, జిల్లా ఉపాధ్యక్షులు కోట మాలాద్రి, జగన్నాధం, సీనియర్ నాయకులు నూతలపాటి చిన్న, ఏఐటీయూసీ గుంటూరు నగర అధ్యక్షులు రావుల అంజిబాబు, విరిగినేని వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య, ఆకిటి రామచంద్రుడు, అనిల్ గోపి, విజయ్, రాకేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యశ్వంత్, నగర కార్యదర్శి బన్నీ, వెంకట్, అజయ్, సీఐటీయూ నాయకులు నికల్సన్, ఖాసిం వలి, ఐఎఫ్‌టీయూ నాయకులు మేకల రవి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా సీపీఐ ద్వితీయ మహాసభ ఘనంగా నిర్వహిస్తాం: మారుతి

విశాలాంధ్ర - వినుకొండ : సీపీఐ పుట్టి వందేళ్లు పూర్తి అయిన సందర్భంగా పల్నాడు జిల్లా ద్వితీయ మహాసభలు ఈ నెల 7, 8 తేదీలలో వినుకొండ పట్టణంలో ఘనంగా నిర్వహిస్తున్నామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.మారుతి వరప్రసాద్ అన్నారు. సీపీఐ నియోజకవర్గ సమావేశం శివయ్య భవన్‌లో సంద్రపాటి సైదా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మారుతీ మాట్లాడుతూ. 7వ తేదీ మధ్యాహ్నం భారీ ఎత్తున వేలాదిమంది ప్రజలతో భారీ ప్రదర్శన, శివయ్య స్తూపం వద్ద బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఐ సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సీపీఐ కార్యదర్శ వర్గ సభ్యులు మాజీ శాసన మండలి సభ్యులు జల్లి విల్సన్, సీపీఐ కార్యదర్శ వర్గ సభ్యులు జి. ఈశ్వరయ్య, జంగాల అజయ్ కుమార్ పాల్గొని ప్రసంగిస్తారని పేర్కొన్నారు. 8వ తేదీన జిల్లాలో ఎంపికైన ప్రతినిధుల సభ గంగినేని కళ్యాణ మండపంలో జరుగుతాయన్నారు. ఈ సభలో జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్

కార్యచరణ రూపొందిస్తారని, నూతన కమిటీ ఎన్నిక నిర్వహిస్తారని వారన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము, ఊట్ల రామారావు, కొండ్రముట్ల సుభాని, పిన్నబోయిన వెంకటేశ్వరరావు, వందనం, కొప్పవరపు మల్లికార్జున, పటాన్ లాల్ ఖాన్, బూదాల చిన్నా, కిషోర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ద్వితీయ మహాసభలు దిగ్విజయం

(మొదటి పేజీ తరువాయి) ప్రధాన కార్యదర్శి దుర్గాభవానీ తదితరులతో పాటు జిల్లా, నగర స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్య పాల్గొన్నారు. కలుషితమైన నీటి ప్రభావంతో కిడ్నీ వ్యాధి ప్రభావానికి గురవుతున్న తిరువూరు నియోజకవర్గం ఏ కొండూరు ప్రజలకు సురక్షితమైన కృష్ణాజలాలు తరలింపు ప్రక్రియ కోసం సుదీర్ఘ పోరాటాలు చేశామని తెలిపారు. ప్రజారోగ్యం లక్ష్యంగా 100కిలోమీటర్ల పాదయాత్ర చేసి ఈ ప్రాజెక్టును సాధించుకున్నామని తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీకి జగ్గయ్యపేట కంచుకోటని తొలి శాసనసభ్యులుగా పిల్లలమర్రి వెంకటేశ్వరరావు ఎన్నికై ప్రతిపక్షనాయకుడిగా సమస్యలపై ప్రభుత్వంతో పోరాడి విజయాలు సాధించారని గుర్తు చేశారు. ఎంతోమంది పోరాటయోధులను పార్టీ ఇచ్చిందని ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, మాజీ ఎమ్మెల్యే ఉదయబానుల రాజకీయ ప్రస్థానం కమ్యూనిస్టు పార్టీ నుంచే ప్రారంభమైందని గుర్తు చేశారు. ఈ సభల్లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సీహెచ్ కోటేశ్వర రావు, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. దుర్గాభవాని, విజయవాడ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు, కృష్ణాజిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు, ఎన్టీఆర్ జిల్లా సహాయ కార్యదర్శి బుడ్డి రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చుండూరు సుబ్బారావు,వల్లంకొండ బ్రహ్మం, తూము కృష్ణయ్య, పార్టీ సీనియర్ నాయకులు వట్టికొండ చంద్రమోహన్,ఎంపీటీసీ సభ్యులు ఎం. ప్రకాశ రావు, జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజీ శివాజీ, పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, రైతు సంఘం సీనియర్ నాయకులు నరసింహారావు, తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్ని డు ఎలమందరావు, విజయవాడ నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బుట్టిరాయప్ప తదితరులతో పాటు స్థానిక పార్టీ నాయకులు పోతుపాక వెంకటేశ్వర్లు, కనకపుడి బాబురావు,మెటి కల శ్రీనివాసరావు, భోగ్యం నాగులు,షేక్ కరీం,మహమ్మద్ అసదుల్లా, కరి సే మధు,నీలకంతం శివప్రసాద్ తో పాటు వివిధ కార్మిక సంఘాల నాయకులు ,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

-నేడు ప్రతినిధుల సమావేశం...

ఎన్టీఆర్ జిల్లా ద్వితీయ మహాసభల్లో భాగంగా రెండవ రోజు ప్రతినిధుల సమావేశం ఆగస్టు 2వ తేదీ శనివారం ఉదయం 9గంటలకు జరగుతుందని పార్టీ కార్యదర్శి దోనేపూడి శంకర్ తెలిపారు. జగ్గయ్యపేటలోని జెఆర్‌సి కళాశాల ప్రక్కన గల ఎస్ఎల్ఎస్ ఫంక్షన్ హాల్‌లో ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. వీరులపాడు పార్టీ సీనియర్ నాయకుడు ప్రకాశరరావు పతాక ఆవిష్కరణతో ఈ సమావేశం ప్రారంభించబడని అన్నారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి భవిష్యత్తు ప్రణాళికలు, కార్యచరణ తదితర అంశాలతో పాటు పార్టీ నివేదికపై పలు కీలక అంశాలను చర్చించుకోవడం జరుగుతోందన్నారు. జిల్లా స్థాయి నాయకులు, ప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

సీపీఐ జిల్లా మహాసభలకు తరలిన పార్టీ శ్రేణులు

విశాలాంధ్ర-ఏకొండూరు: భారత కమ్యూనిస్టు పార్టీ నూరు వసంతాల ప్రయాణంలో అనేకమైన విజ యాలు సాధించి పేద బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు శ్రమించి వారి అభ్యున్నతికి కృషి చేస్తూ నేడు పారిశ్రామిక వాడ జగ్గయ్యపేటలో ఎన్టీఆర్ జిల్లా ద్వితీయ మహాసభలు జరుపుకుంటున్న ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ ఏ కొండూరు మండలం నుంచి మహా సభలు జయప్రదం కోరుతూ సీపీఐ శ్రేణులు వ్యవసాయ కూలీలు, రైతులు యువకులు, మహిళలు, రెండు బస్సులలో భారీగా తరలి వెళ్లారు. కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల డేవిడ్. సిపిఐ మండల కార్యదర్శి ముచింతల వెంకటేశ్వరరావు. సిపిఐ సీనియర్ నాయకులు దాడి ఆదినారాయణ, తేళ్లూరి సంగీతరావు మేకల అశోక్, ఎస్కే కరీముల్లా పంబి మోహనరావు, ముచ్చింతల మహేష్. మహిళా సమాఖ్య నాయకులు మేకల హేమలత, మేకల మోషే తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణకు కమీషనర్ పరిశీలన

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో మెరుగైన పారిశుధ్య నిర్వహ ణకు ఎటువంటి ఇబ్బందులున్న సిబ్బంది తమకు నేరుగా తెలుపువచ్చని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. కమిషనర్ ఎంజి రోడ్, ఎన్టీఆర్ సర్కిల్, పటమట, బెంజ్ సర్కిల్ ప్రాంతాల్లో శుక్రవారం పర్యటించి పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ప్రతిరోజు వ్యర్థాలు సేకరించే సమయంలో కలుగుతున్న ఇబ్బందులు, పనిముట్లు, తోపుడుబండ్లు సరైనవి ఉన్నాదీ లేనిదీ పారిశుధ్య కార్మికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యర్థ సేకరణలో తడి, పొడి చెత్త, హానికారక వ్యర్థాలను విడి విడిగా సేకరించాలని, ఇంటి వద్దనే వ్యర్థాలను విభజించాలని ప్రజలకు తెలియజేయాలన్నారు. నగరంలో పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి లోపం లేకుండా చూడాలని, మెరుగైన పారిశుధ్య నిర్వహణకు ఎటువంటి సౌకర్యాలు కావాలన్నా తాము వెనకాడేది లేదని స్పష్టం చేశారు.

పింగళి వెంకయ్య చరిత్ర చిత్రపటం ఆవిష్కరణ

విశాలాంధ్ర - బ్యూరో మచిలీ పట్నం : మువ్వ న్నెల జెండా రూపకర్త స్వతంత్ర్య సమర యోధులు తెలుగు వారు మన కృష్ణాజిల్లా వాసి కావడం మనందరికి గర్వకారణం అని జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ గీతాంజలీ శర్మ అన్నారు. పింగళి వెంకయ్య ఆగస్టు2వ తేదీన 147 జయంతి సందర్భంగా వెలుగు ఫౌండేషన్ అద్యక్షులు చందమామ బాబు ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ చాంబర్‌లో పింగళి వెంకయ్య చరిత్ర తెలియజేసే చిత్రపటాన్ని గీతాంజలీ శర్మ, డీఆర్ఓ చంద్రశేఖర రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. భావితరాలకు తెలిసే విధంగా చేపడుతున్న వెలుగు ఫౌండేషన్‌ను అభినందించారు. వెలుగు ఫౌండేషన్ అద్యక్షులు బాబు మాట్లాడుతూ పింగళి వెంకయ్య చరిత్ర తెలియజేసే చిత్రపటాన్ని ప్రతి విద్యాల యంలో, గ్రంథాలయాల్లో ఏర్పాటు చేయడం వలన భావితరాలకు పింగళి వెంకయ్య చరిత్ర తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లా రెడ్‌క్రాస్ కార్యదర్శి పి. శంకర్ నాథ్, వెలుగు ఫౌండేషన్ ఉపాధ్యక్షులు రేపల్లె వసంతరావు, జగ్గారావు, పి. హరిరామకృష్ణ పాల్గొన్నారు.

పరిశుభ్రతతో పర్యావరణం కాపాడుతాం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : పరిశుభ్రత అనే సందేశాన్ని దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరు వృత్తిపరమైన బాధ్యతలలో ముందుకు తీసుకెళ్లాలని అప్పుడే పర్యావరణం కాపాడగలుగుతామని విజయవాడ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) మోహిత్ సోనాకియా అన్నారు. విజయవాడ రైల్వే స్టేషన్‌లో విజయవాడ డివిజన్‌లో స్వచ్ఛత అభియాన్‌ను ఉత్సాహంగా ప్రారంభించారు. రైల్వే అధికారులు,సిబ్బంది, భారత్ స్కౌట్స్ & గైడ్స్, పారిశుధ్య కార్మికులతో డిఆర్ఎం స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రత అనేది ఒకేసారి తీసుకునే కార్యక్రమం కాదు, నిరంతర నిబద్ధతతో కొనసాగించాలన్నారు. రైల్వే కార్యకలాపాలలోని ప్రతి అంశంలోనూ స్వచ్ఛతను సమగ్రపరచాలని,దానిని జీవన విధానంగా మార్చాలనితాము నిర్ణయించామన్నారు. స్టేషన్లను శుభ్రపరచడం కంటే ఎక్కువగా మన పరిసరాలలో అవగాహన కల్పించడం ప్రధానం అన్నారు. పలు చోట్ల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. బహుళ రైల్వే విభా గాల నుండి ఉత్సాహంగా పాల్గొన్నారు, సీనియర్ డిఈఎన్ హెచ్ఎమ్ ఎం వంశీకాంత్,బ్రాంచ్ అధికారులు, సిబ్బంది, వాలంటీర్లు, భారత్ స్కౌట్స్&గైడ్స్ పాల్గొన్నారు.

జక్కంపూడి ఎంపీఎస్‌లో తనిఖీలు

విశాలాంధ్ర-విజయవాడస్పోర్ట్స్: విజయవాడ రూరల్ మండలంలోని ఎంపీఎస్ జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీలోని పాఠశాలకు ఎం.ఈ.ఓ-2 సూరిబాబు, సీఆర్పీ శాంత కుమారి సర్ప్రైజ్ విజిట్ చేశారు. ప్రధాన ఉపాధ్యాయులు యూసఫ్ విద్యార్థుల ఉపాధ్యాయుల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిడ్-డే-మీల్స్ వివరాలు యూనిఫామ్ కిట్ ఆన్‌లైన్ వివరాలు అడిగి తనిఖీ చేశారు. ఉపాధ్యాయులకు, హెడ్‌మాస్టర్‌కి కొన్ని సూచనలు చేసినారు. అలాగే మిడ్ డే మీల్స్ టేస్ట్ చేశారు. ఎస్ఎంసి కమిటీ సభ్యులకు తల్లిదండ్రులకు పాఠశాల పనితీరు గురించి అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు.

అరిసేపల్లిలో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : మచిలీపట్నం శాసన సభ్యులు మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట గునాధ్ దుర్గాప్రసాద్, గోపీచంద్, చిన్నాపురం ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ చిలంకుర్తి పిచ్చయ్య, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గళ్లా తిమూతి, స్థానిక నాయకులు అమ్మిరెడ్డి శివ, రామదేను వేణు, లంకె శేషగిరి తదితరులు పాల్గొని మచిలీపట్నం నియోజక వర్గం పరిధిలోని అరిసేపల్లి గ్రామంలో రూ.60 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం, రూ.10 లక్షలతో వాటర్‌ప్లాంట్ మరమ్మత్తు పనులు, అదేవిధంగా 8మంది అర్హులైన లబ్ధిదారు లకు కొత్తగా పింఛన్లు మంజూరు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ (కుంచె నాని) వెంకట గురునాథ్ దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ప్రజల అవసరాలు గుర్తించి పథకాల అమలులో నిష్పగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామస్థులు అభివృద్ధి పనులకు కృతజ్ఞతలు తెలిపారు.

మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర-విజయవాడ: పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ఉపాధి అవకాశాలను మెరుగు పరిచి మహిళా పారిశ్రామికవేత్త లుగా తీర్చిదిద్దే లక్ష్యంతో సెర్ప్ ద్వారా శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. విజయవాడ రూరల్ గొల్లపూడి లోని హోటల్‌లో సెర్ప్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి వ్యవసాయ ఆధారిత జీవనోపాదుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు మహిళల జీవన ప్రమాణాలను పెంచడంతో పాటు మహిళా సాధికారకతకు తోడ్పడు తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పి4 కార్యక్రమంలో భాగస్వాములే మహిళా పారిశ్రామిక వేత్తలు బంగారు కుటుంబాలకు మార్గదర్శకులు కావాలన్నారు. తద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించిన స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలను చేరుకునేం దుకు కృషి చేయాలని కోరారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా ఇప్పటికే ఎగ్జిబిషన్లు, వర్క్ షాపులు, ప్రత్యేక ఇగ్నేట్ సెల్ ద్వారా అవగాహన కల్పిస్తూ ప్రతి మహిళను పేదరికం నుండి దూరం చేసి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించుకోవాలన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల డిపిఎం లైవ్లీహుడ్స్, ఏపిఎం లైవ్లీహుడ్స్ హాజరయ్యారు. డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.వి.నాంచార రావు, సెర్ప్ అసి స్టెంట్ డైరెక్టర్ మహిత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్ల బిగింపు రద్దుపై సంతకాల సేకరణ

విశాలాంధ్ర-కూచిపూడి: విద్యుత్ చార్జీలు తగ్గించాలని, సర్దుబాటు చార్జీలు ఎత్తివేయాలని, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొనసాగుతున్న సంతకాలు సేకరణలో భాగంగా మొవ్వ మండలం పెదపూడి సెంటర్‌లో ఇంటింటికి, వ్యాపారస్తులు వద్ద ముఖ్యమంత్రికి ఇచ్చే వినతి పత్రంపై సంతకాల సేకరణ చేయించారు.కార్యక్రమంలో సీపిఐ పామర్రు నియోజకవర్గ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, ప్రజానాట్య మండలి మండల నాయకులు కొండా నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణ రావు, సీఐటీయూ మొవ్వ మండల నాయకులు చిగురుపల్లి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

విశాలాంధ్ర-గన్నవరం : తల్లి బిడ్డకు జన్మించిన గంటలోపు తల్లి ముర్రిపాలు పట్టించాలని సిడిపిఓ జి మంగమ్మ తెలిపారు. శుక్రవారం గన్నవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో తల్లిపాలు వారోత్సవాల సందర్భంగా పిల్ల తల్లుల్లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిపాలు పట్టడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా, పౌష్టికంగా తెలివితేటలు ఉంటాయని తెలిపారు. ఈ సూచనలు జన్మించిన తల్లులు ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. తల్లిపాలు ఇవ్వటం వల్ల కలిగే లాభాలు అనర్థాలు నష్టాలు వివరించి తల్లులు తప్పనిసరిగా తల్లి గంటలోపు బిడ్డకు పాలు తాగించాలని ఇది ప్రతి ఒక్కరు గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగ పద్మావతి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

పేదవాడికి ఆసరా ఎన్టీఆర్ భరోసా : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బంటుమిల్లి : ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పేదవాడికి ఆసరాగా నిలుస్తూ వారి కుటుంబాల్లో సంతోషాన్ని నింపుతుందని పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను మండల పరిధిలోని ముంజులూరు గ్రామంలో శుక్రవారం శాసన సభ్యులు కాగిత కృష్ణప్రసాద్ లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా కాగిత మాట్లడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను రూ.4వేలు, రూ.6వేలు, రూ.15వేలకు పెంచి పేదలకు ఆర్థిక భరోసాను కల్పించిందన్నారు. ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామని, అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి పేదల కడుపు నింపుతున్నమన్నారు. తల్లికి వందనం కింద అర్హులైన ప్రతి బిడ్డకు రూ.15వేలు తల్లుల ఖాతాల్లో వేశారన్నారు. ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా పేదలను ఆదుకున్న ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వమన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

సుపరిపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్సీ ఆలపాటి రాజా

విశాలాంధ్ర-ఘంటసాల : ఏపీ ప్రజలందరికీ సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గుంటూరు - కృష్ణా జిల్లాల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ (రాజా) అన్నారు. ఘంటసాల మండలం తాడేపల్లి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి ఏడాదిలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఎమ్మెల్సీ రాజా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని, సీఎం నారా చంద్రబాబు ఆధ్వర్యంలో తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, పింఛన్ల పెంపు అమలు చేయడంతో పాటు ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నట్లు చెప్పారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నేతలతో కలిసి నివాళులర్పించారు. టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ నేతలు పరుచూరి సుభాష్ చంద్రబోస్, శ్రీకాకుళం డీసీ చైర్మన్ అయినపూడి బాను ప్రకాష్, ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్న), పార్టీ నేతలు బొబ్బా గోవర్ధన్, గొర్రెపాటి వెంకట రామకృష్ణ, సూరపనేని శివరామప్రసాద్, యార్లగడ్డ వీరభద్రరావు, పరిశె చలపతి, దిరిశం బాలకోటయ్య, గుత్తికొండ ప్రసాద్, టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే కొలికపూడి

విశాలాంధ్ర-ఏ కొండూరు: అభివృద్ధి సంక్షేమమే కూటమి లక్ష్యం ధ్యేయమని తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్ర మాన్ని చేపట్టిందని, ఏ కొండూరు మండలం కోడూరు గ్రామంలో పాల్గొన్నారన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో సూపర్ సిక్స్ హామీలు అమలులో భాగంగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, విద్యార్థిని విద్యార్థులకు అమ్మకు వందనం వంటి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో సూపర్ సిక్స్ హామీలు అమలులో భాగంగా ఇచ్చిన ప్రతి హామీకి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుం దన్నారు. అలానే రాష్ట్ర అభివృద్ధి రాజధాని నిర్మాణం కోసం ముఖ్య మంత్రి చంద్రబాబు నిరంతర శ్రామికుడిలా పనిచేస్తున్నారన్నారు. ఆగస్టు నెలా ఖరుకల్లా మండలంలో ప్రతి ఇంటికి కృష్ణా జలాలు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బరోతు పిక్లా నాయక్, జి రాంప్రసాద్‌రెడ్డి, వి సాంబశివరావు, టిడిపి సీనియర్ నాయకులు గడ్డి కృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర- కూచిపూడి: వారం రోజులు పాటు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ కేంద్రాలలో జరిగే తల్లిపాల వారోత్సవాలు శుక్రవారం ప్రారంభించారు. మొవ్వ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో స్త్రీ శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఎంఎన్‌రాణి ముఖ్యఅతిథిగా పాల్గొని బిడ్డ పుట్టిన అరగంటలోనే తల్లిపాలు (ముర్రుపాలు) అందిస్తే బిడ్డ ఆరోగ్యంగావిదుగుతారని సూచిస్తూ తల్లి పాల విశిష్టతను గురించి వెల్లడించారు. కార్యక్రమంలో సిడిపిఓ ఎస్. ప్రసన్న విశ్వనాథ్, సెక్టార్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని ర్యాలీ నిర్వహించారు. పోషక పదార్థాలఎగ్జిబిషన్ ప్రారంభించి పరిశీలించారు. గర్భిణీలకు, బాలింతలకు పాలు కోడిగుడ్లు తదితర ఆహార పదార్థాలు, అలాగే తల్లిపాల వారోత్సవాల పత్రాలను ఆవిష్కరించారు.

నేతన్నలకు ఉచిత విద్యుత్ పై హర్షం

విశాలాంధ్ర- పెడన : ఆంధ్రప్రదేశ్‌లో చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం నేటి నుండి ఉచిత విద్యుత్ 200యూనిట్ల అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పెడన నుండి కాంగ్రెస్ పార్టీ నుండి జిల్లా వీవర్స్ సెల్ అధ్యక్షులు ఆకురాతి జనార్దన రావు కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా ఈ పథకం అమలు చేయటం చాలా సంతోషం. అలాగే చేనేత పై విధిస్తున్న జి యస్ టీ పన్ను ను కూడా ఎత్తివేసి రాష్ట్రంలో చేనేత పరిశ్రమకు పూర్వ వైభావం తేవాలని ఆయన కోరారు.

చల్లపల్లిలో వితంతు పింఛన్లు మంజూరు

విశాలాంధ్ర - చల్లపల్లి : ప్రభుత్వం నూతనంగా సామాజిక ఫించన్లను మంజూరు చేసింది. భర్త చనిపోయిన మహిళలకు వితంతు ఫించన్లను రాష్ట్రవ్యాప్తంగా మంజూరుచేసి శుక్రవారం పంపిణీ చేశారు. చల్లపల్లి మండలంలో కొత్తగా 137 మందికి వితంతు పింఛన్లు మంజూరు కాగా, ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలు, అధికారులు గ్రామాల్లో లబ్ధిదారులకు పింఛన్లు అందచేశారు. చల్లపల్లి ఎంపీపీ కోట విజయరాధిక, వైస్‌ఎంపీపీ మోర్ల రాంబాబు, సర్పంచ్లు పైడిపాముల కృష్ణకుమారి, దొక్కు నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ ముమ్మనేని నాని, డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప కుమార్, ఈవో పీవీ. మాధవేంద్రరావు తదితరులు ఫించన్లు పంపిణీ చేసిన వారిలో ఉన్నారు. ఎం పీడీవో ఎవి.రమణ, డిప్యూటీ ఎండీవో రవిశంకర్ల పర్యవేక్షణలో ఆయా గ్రామపంచాయతీల కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది కలిసి సర్పంచ్లు, ఎంపీటీసీలు, నేతలతో కలిసి గ్రామాల్లో పింఛన్లు పంపిణీ చేశారు.

ప్రకటన

మహారాజశ్రీ విజయవాడ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No. 1/17 in
O.S.No. 362/2014

Between:
సప్తగిరి గ్రామీణ బ్యాంకు,
గవర్నరు పేట, విజయజవాడ – DHR
And
నడకుడి అరవింద్ & మరియొక్క – JDR's
JDR No.1: నడకుడి అరవింద్
తండ్రి: శంకరయ్య
డిప్యూటీ తహశీల్దార్, R.D.O. ఆఫీస్, తిరువూర్,
యన్.టి.ఆర్.జిల్లా.

పై నెంబర్ E.P. 1వ JDR హాజరు నిమిత్తం ది.04-08-2025కు వాయిదా అయివున్నది. కావున వాయిదా రోజున ఉదయం 10.30 ని॥లకు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు ఉన్నచో తెలపుకొనవలెను. లేనిచో పరోక్షములో తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఇట్లు
మందపాటి బసవరెడ్డి
DHR తరపు అడ్వకేటు
సూర్యరావు పేట, విజయవాడ-2.
సెల్: 9440152434

విజయవాడ,
ది. 30-07-2025

CHANGE OF NAME

I, Kodaru Latha, W/o. Bandi Durga Prasad, Residing at 4-155, Flat No.303, 3rd Floor Pattabhi Residency, Poranki, Near ZPH School, Poranki (Rural), Krishna, Andhra Pradesh - 521137. I here by declare that in my Passport my name is wrongly mentioned as **Bandi Latha.** Both Names belongs to one and same person i.e. **Kodaru Latha** Here after my name is know as **KODARU LATHA**

డాక్యుమెంట్ పోయినది

గొరిజాల రాధిక, భర్త శేషు అను నేను ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామ నివాసిని. నేను మూలపాడు నుండి ఇబ్రహీంపట్నం ప్రయాణం చేయుచుండగా కంచికచర్ల సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు, ఏటూరు గ్రామం రీ సర్వే నెంబర్ 91/1బి లోని య1- 06 ట్లు విక్రయానికి సంబంధించిన 28-11-2014 వ తేదీన రిజిస్టర్ కాబడిన దస్తావేజు నంబర్ 9058/2014 గల డాక్యుమెంటు పోయినది. కావున దొరికిన వారు ఈ 94916 48853 నెంబర్‌కు తెలియజేయగలరు

ద్వితీయ మహాసభలకు తరలిన నాయకులు, కార్యకర్తలు

– జెండా ఊపి వాహనాలను ప్రారంభించిన జి కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: జగ్గయ్యపేటలో జరుగుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్టీఆర్ జిల్లా ద్వితీయ మహా సభలకు విజయవాడ నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ నగర సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్సులను పార్టీ కార్యాలయం దాసరిభవన్ నుండి శుక్రవారం ఉదయం నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ సారథ్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ద్వితీయ మహాసభలు జిల్లా పార్టీ పూర్వ వైభవానికి నాంది కానున్నాయని తెలిపారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా చోటు చేసుకు ంటున్నాయని, ప్రజా సమస్యలు పరిష్కరిం చడంలో పాలకులు విఫలం చెందారని విమర్శిం చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాభవానీ, నగర అధ్యక్షులు పంచదర్ల దుర్గాంబ, పార్టీ నగర సహాయ కార్య దర్శులు లంకా దుర్గారావు, నక్కా వీరభద్రరావు, కార్యదర్శి వర్గ సభ్యులు కెవి భాస్కరరావు, తాడి పైడయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆటో మ్యుటేషన్ సేవలకు ప్రభుత్వ శ్రీకారం

– ఈజ్ ఆఫ్ డూయి ంగ్‌తో పాటుస్పీడ్ ఆఫ్ డూయింగ్ సర్వీసులు
-కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: ఆటో మ్యుటేషన్ ప్రక్రియకు శ్రీకారంచుట్టడం ద్వారా రిజిస్ట్రేషన్ సేవలు మరింత పారదర్శకమయ్యాయని ఇదో విప్లవాత్మ కమైన మార్పు అని, కొత్త విధానంలో ఒకరోజు ఒకే చోట చాలా తక్కువ సమయంలో రిజిస్ట్రేషన్‌తో పాటే తక్షణ మ్యుటేషన్ జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.రాష్ట్రంలోని 17 మునిసిపల్ కార్పొ రేషన్ల పరిధిలో శుక్రవారం ఆటో మ్యుటేషన్ సేవలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిష నర్ ధ్యానచంద్ర హెచ్‌ఎంతో కలిసి నగరంలోని గాంధీనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ సమయంలోనే మ్యుటేషన్ అవుతున్న ప్రక్రి యను పరిశీలించారు. నగరంలోని చిట్టినగర్‌కు చెందిన నంబూరు సామ్రా జ్యలక్ష్మి కొనుగోలు చేసిన రెసిడెన్షియల్ ఆస్తి రిజిస్ట్రేషన్, ఆటో మ్యుటేషన్ ప్రక్రియను స్టెప్ 1 మొదలు స్టెప్ 7 వరకు చివరగా మ్యుటేషన్ సర్టిఫికేట్ జనరేట్ అయినంత వరకు ప్రక్రియను పరిశీలించారు. ఇదంతా అరగంట లోనే పూర్తికావడంతో ఇరు పార్టీలు ప్రభుత్వ సేవల్లో వేగంపై ఆనందం వ్యక్తం చేశాయి. కలెక్టర్ లక్ష్మీశ, కమిషనర్ ధ్యానచంద్రలు లబ్ధిదారుకు మ్యుటేషన్ సర్టిఫికేట్ అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎ.రవీంద్రనాథ్, జిల్లా రిజిస్ట్రార్ వీవీవీ దుర్గాప్రసాద్, సబ్ రిజిస్ట్రార్లు ఎండీ ఆరిఫ్, కె.వెంకటేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

గడ్కరికి నేషనల్ హైవేరోడ్ల ప్రతిపాదనలు



విశాలాంధ్ర- బ్యూరో మచిలీపట్నం : ఢిల్లీలో కేంద్ర మంత్రి గడ్కరిని కలిసిన ఎంపీ బాలశౌరి రోడ్ల మంజూరు గురించిన ప్రతిపాదనలు ఇచ్చారు. 31న ఎంపీ బాలశౌరి మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని కృష్ణాజిల్లాలోని గుడివాడ నుండి కంకి పాడు వరకు 27 కిలోమీటర్ల విస్తీర్ణంలో గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు ప్రాజెక్టును మంజూరు చేయవలసిన అవస రాన్ని వివరించారు. ఈ రోడ్డు మూడు నేష నల్ హైవేలను కలుపుతుందని, గుడివాడ నుండి విజయ వాడకు ప్రయాణం చాలా తక్కువ సమయ ంలో చేరుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుత రోడ్డు వలన ఈ ప్రాంతంలో ప్రయాణించే ప్రజలు, రవాణాదారులు, రైతులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారని, అందుకే గ్రీన్‌ఫీల్డ్ రోడ్డును ప్రతిపాదించారు.గుడివాడ పట్టణ పరిధిలోని జాతీయ రహదారి 216 హెచ్ కోసం వార్షిక ప్రణాళిక కింద 18.50 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనను మంత్రికి సమర్పించడం జరిగింది. గుడివాడ కృష్ణాజిల్లాలో కీలకమైన పట్టణ కేంద్రం అని ముఖ్యంగా గుడివాడ పట్టణ పరిధిలో భారీ వాహనాల రాకపోకలను ఎదుర్కొంటుందని, పట్టణం లోని ప్రస్తుత పరిస్థితి తరచుగా ట్రాఫిక్ రద్దీ మరియు ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యానికి కారణమౌతోందని ఈ ప్రతిపాదనను ప్రస్తుత వార్షిక ప్రణాళికలోనే మంజూరు చేయాలని కోరడం జరిగి ందన్నారు. ఈ ప్రాజెక్టు త్వరగా అమలు చేయడం వలన ట్రాఫిక్ భారాన్ని తగ్గించడం, రహదారి భద్రతను పెంచడం జరిగిందన్నారు. గుడివాడ పట్టణ పరిధిలోని అనుసంధానించే రోడ్డు 28.300 నుండి 30.100 వరకు రూ.28.53 కోట్ల మొత్తా నికి మరొక డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టును ఎంఓఆర్ టిహెచ్ వారికి సమర్పించడం జరిగిందన్నారు. ప్రజలు పట్టణ ట్రాఫిక్ నిర్వహణ ప్రయోజనాల దృష్ట్యా వీటిని ప్రాధాన్యత సమస్యలుగా పరిగణించా లని మంత్రిని కోరారు. మచిలీపట్నం పోర్టుకు అనుసంధాన రహదారులు మచిలీపట్నం సౌత్ పోర్ట్ నుండి ఎన్‌హెచ్ 65 వరకు ఆరు లైన్ల గ్రీన్ ఫీల్డ్ రోడ్డుకు 350 కోట్ల మంజూరు ప్రతిపాది కత18.5 కి.బీ. ఆరులైన్ల గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు మచిలీపట్నం సౌత్ పోర్ట్ నుండి రైస్ మిల్ వరకు జాతీయ రహదారి 65 మధ్య ప్రత్యక్ష సమర్థవంత మైన కనెక్షన్ ఏర్పాటు చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. దీనివలన పోర్టుకు పోర్టు నుండి వస్తువుల తరలింపును గణనీ యంగా పెంచుతుందని, ఆ ప్రాంతం లో వాణిజ్య కార్యకలాపాలను బలో పేతం చేస్తుంది. ఇందులో భాగంగా 7 అండర్ పాస్‌లు, 3 ఫ్లైఓవర్ల నిర్మాణం జరుగుతుంది. బీచ్ రోడ్‌లో కూడా ఒక ఫ్లైఓవర్‌ను నిర్మిస్తారు. ప్రాజెక్టు 2 మంగినపూడి బీచ్ రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా అప్‌గ్రేడ్ చేయడం, సుమారు 11.7 కి.మీల విస్తీర్ణంలో ఉన్న మంగిన పూడి బీచ్ రోడ్డు తీరప్రాంతం, మచిలీపట్నం పట్టణం మధ్య కీలకమైన లింక్‌గా పనిచేస్తుందని, ఈ రోడ్డును నాలుగు లైన్ల ఆకృతిగా అప్‌గ్రేడ్ చేయడం వలన రవాణా మెరుగుపడుతుందని తెలిపారు. పర్యాటకాన్ని ప్రోత్సహిస్తుందని, స్థానిక ఆర్థికాభివృద్ధికి ఊతం ఇస్తుందని మంత్రి గడ్కరికి వివరించారు. ప్రతిపాదనల నివేదికలను పరిశీలిం చిన మంత్రి గడ్కరి వెంటనే అధికారులను పిలిపి ంచి పైన పేర్కొన్న రహదారుల గురించి రాష్ట్ర అధికారుల నుండి నివేదికలను తెప్పించుకొని నిధుల మంజూరు కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయవలసిందిగా ఆదేశించారు. అడిగిన వెంటనే స్పందించిన మంత్రి గడ్కరికి ఎంపీ బాలశౌరి కృతజ్ఞతలు తెలిపానన్నారు.

దసరా ఉత్సవాలకు పటిష్ట భద్రత

విశాలాంధ్ర-విజయ వాడ (క్రైం): దసరా ఉత్సవాలకు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తు న్నట్లు విజయవాడ సీపీ ఎస్వీరాజశేఖర బాబు అన్నారు. శుక్రవారం విజయవాడ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2వతేదీ వరకు జరిగే దసరా ఉత్సవాలపై దుర్గామల్లేశ్వర స్వామి దేవాలయం అధికారులతో కలిసి పోలీస్ అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది 11 రోజుల దసరా ఉత్సవాలు నిర్వహిం చడం జరుగుతోందన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తారన్నారు. ఈనేపథ్యంలో క్యూలైన్ల రద్దీ, స్నానఘాట్, ప్రసాదం కౌంటర్లు, వద్ద రద్దీని తగ్గించి త్వరగతిన అమ్మవారి దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. భక్తులకు సమాచారం నిమిత్తం, వారికి మెరుగైన సౌకర్యాలు అందించడానికి వీలుగా అవసరమైన ఏర్పాట్లపై, ట్రాఫిక్ నిర్వహణ బందోబస్త్ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సమావేశంలో డీసీపీ కేజీవీ సరిత, తిరుమలేశ్వరరెడ్డి, ఎస్‌వీడీ.ప్రసాద్, ఆలయ ఈవో శీనా నాయక్, ఏడీసీపీలు రాజారావు, రామకృష్ణ, ఏవీఎల్. ప్రసన్నకుమార్, ఏసీపీ దుర్గారావు, సీఐ గురు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు అసౌకర్యం కలగనివ్వం

– ఆర్టీసీ డీఎం హనుమంతరావు

విశాలాంధ్ర – చల్లపల్లి : ప్రయాణికులకు అసౌకర్యం కలగనివ్వమని అవనిగడ్డ ఆర్టీసీ డిపో మేనేజర్ కె.హనుమ ంతరావు తెలిపారు. శుక్రవారం ఆయన చల్లపల్లి బస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసేం దుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. 15వ తారీఖు నుండి ప్రయా ణికుల సంఖ్య పెరగనున్న నేపథ్యంలో బస్టాండ్లలో సౌకర్యాలు మెరుగు పరిచేం దుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. డిపో పరిధిలోని అన్ని బస్‌స్టే షన్లు పరిశీలించి విద్యుత్ సౌకర్యం, తాగునీటి వసతి, ప్రయాణికులు కూర్చునేందుకు కుర్చీలు, ఫ్యాన్లు, టాయిలెట్స్ వాటి పనితీరు మెరుగు పరిచేందుకు సిబ్బందికి తగు సూచనలు చేశామన్నారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. డ్రైవర్లు, కండక్టర్లు ప్రయాణికుల పట్ల గౌరవ మర్యాదలతో మెలగాలని ఆదేశాలిచ్చామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో కూచిపూడి, మొవ్వ, చల్లపల్లి బస్ స్టేషన్లను సం దర్శించి సౌకర్యాల మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డీఎం వివరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలక్ష్మి, సూపరింటెండెంట్ పి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేసిన వీఎంసీ కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం గిరిపురం పరిసర ప్రాంతాల్లో ఇంటింట పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఆ ప్రాంతాల్లో గల పెన్షన్ దారుల ఆధార్ కార్డు పరిశీలించి, ఫేస్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్ఆర్ఎస్) ద్వారా చెక్ చేసి, వారికి పెన్షన్ డబ్బులు అందజేశారు. వారితో మాట్లాడి వాళ్లకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని ప్రతినెల పెన్షన్ వస్తుందా లేదా, ఇంటికి వచ్చి ఇస్తున్నారా లేదా, ఎంత డబ్బులు ఇస్తున్నారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరింటికల్లా పెన్షన్ పంపిణీ మొదలుపెట్టా లని, పెన్షన్ పంపిణీలో ఎటువంటి అలసత్వం వహించ రాదని, పెన్షన్ దారుల ఇంటి వద్దకు వెళ్లి కచ్చితంగా పెన్షన్ అందించాలని ఆదేశించారు. మధ్యాహ్నం 12 గంటల వరకు నగరపాలక సంస్థ పరిధిలోని సర్కిల్11లో 20,441 పెన్షన్లకు 17,311, సర్కిల్-2లో 25,830 గాను 21,178, సర్కిల్-3లో 20,453 గాను 17,096 పెన్షన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. మిగిలినవి కూడా సత్వరమే పూర్తి చేసి పింఛన్ లబ్ధిదారులకు సత్వరమే అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కె.ప్రభుదాస్, సిడిఓ జగదీశ్వరి, వీఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

వెయ్యి బంగారు కుటుంబాల బాధ్యత తీసుకున్న డాక్టర్ రాఘవ శర్మ

అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మార్గదర్శి-బంగారు కుటుంబం', 'పీ-4-జీరో పావర్టీ' అనే కార్యక్రమంలో భాగంగా లలిత గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత, ప్రముఖ సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పీవీ రాఘవ శర్మ వెయ్యి బంగారు కుటుంబాల బాధ్యత తీసుకుని మార్గదర్శకులు అయ్యారని ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం ఆయన డాక్టర్ రాఘవ శర్మను కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ డాక్టర్ రాఘవ శర్మను ఆదర్శంగా తీసుకుని మరికొంత మంది బంగారు కుటుంబాలను ఆదరిం చటానికి ముందుకు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. డాక్టర్ రాఘవ శర్మ మాట్లాడుతూ మార్గ

దర్శి-బంగారు, పీ-4 జీరో పావర్టీ అనే కార్యక్రమం చేపట్టడం చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనమని కొనియాడారు. పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్ట్‌నర్‌షిప్ అనే ఈ పీ-4 కార్యక్రమం వల్ల సమా జంలో మంచి జరుగుతుందన్నారు. స్కిల్ డెవలప్ మెంట్‌లో భాగంగా అర్హులైన వ్యక్తులకు ప్రథమ చికిత్సలో శిక్షణ, యువ వాలెంటీర్లకు సీపీఆర్ చేయుటలో శిక్షణ, సాంకేతిక, ఉపాధి అవకాశాల గురించి అవగాహన కల్పిస్తూ కెరీర్ గైడెన్స్, టీచింగ్, న్యూట్రీషనల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్, మదర్ అండ్ చైల్డ్ కేర్ అండ్ వ్యాక్సినేషన్, జబ్బుల బారినపడకుండా ముందు జాగ్రత్తలు, తీసుకునే ఆహారం, మందుల ద్వారా బీపీ, షుగర్ వంటి వ్యాధుల నియంత్రణ, పెద్ద వారికి, పిల్లలకు రెగ్యులర్ హెల్త్ చెకప్, కంటి పరీక్షలు, యోగా, వ్యాయామం, 24 గంటలూ టెలిఫోన్ వ్యాట్సప్ ద్వారా అందుబాటులో ఉంటూ బాధ్యత తీసుకున్న బంగారు కుటుంబాలకు చేయూ తనివ్వనున్నామని పేర్కొన్నారు. జీఎంసీ అడిషనల్ కమిషనర్ చల్లా ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల హక్కులపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-తాడేపల్లి : భారతదేశంలో మహిళల హక్కులను బలోపేతం చేయడం ద్వారా దేశ పురో గతి సాధించవచ్చునని కేఎల్‌యూ న్యాయ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ మెగా ఊజా అన్నారు. మహిళా సాధికారతకు ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి ముందుకు సాగే మార్గాన్ని అన్వేషించడానికి అందరూ ముందుకు రావాలని ఆమె కోరారు. కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలోని రోజ్ హాలులో శుక్రవారం నిర్వహించిన ఈ అవగాహనా సదస్సుకు ఆమె ముఖ్య వక్తగా మాట్లాడుతూ దేశంలో మహిళల హక్కులు విధాన సంస్కరణలు, అట్టడుగు స్థాయి క్రియాశీలత, న్యాయపరమైన జోక్యం వంటి పలు అంశాల గురించి ప్రసంగించారు. వర్సిటీ ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

సంతూర్ రాయల్ సాండిల్ విడుదల

గుంటూరు: సంతూర్ రాయల్ సాండిల్ అనేది విప్రో వినియోగదారుల సంరక్షణ, కాంతి అనేది ఒక ప్రీమియం సంతూర్ పోర్ట్‌ఫోలియో కిందకి వస్తుంది. అది కొత్త ట్రిపుల్ సాండిల్ ప్యాక్‌ను పరిచయం చేస్తూ దాని చర్మ సంరక్షణ రేంజిని విస్తరించింది. సినీ నటి మీనాక్షి చౌదరి టీవీ కమర్షియల్ ద్వారా దీన్ని లాంచ్ చేశారు. ఈ కొత్త ఆఫర్ మూడు ఉత్పత్తులు అయిన సోప్, సాండిల్ వుడ్ ఫేస్ ప్యాక్, సాండిల్ ఫేస్ క్రీమ్‌లతో మనల్ని దగ్గరకు చేరుస్తుంది. మూడు దశల చర్మ సంరక్షణలో భాగంగా మెరుగైన పనితీరుని అందిస్తూ చర్మ సౌందర్యాన్ని పెంచుతూ నల్ల మచ్చలను తగ్గిస్తుంది. ఎంఎస్ పరిశోధన క్లినిక్ నిర్వహించిన క్లినికల్ అధ్యయనం ప్రకారం ఒక వారం రోజుల వాడుక తరువాత మెరుగైన మురుగుదలని చూసామని రెజిమెన్ వివరించారు. టాన్ తగ్గడం మాత్రమే కాకుండా నాల్గవ వారంలో నల్ల మచ్చలు కూడా తగ్గి మంచి కాంతిని గమనించారు. ఈ ఫార్ములాని డెర్మటాలజీ ప్రకారం టెస్ట్ చేసారు. ఇది అన్ని రకాల చర్మాల వారికి సరిపోతుందని లైటెనింగ్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ ప్రసన్న రాయ్ అన్నారు.

అనధికార నిర్మాణాలను ఉపేక్షించం: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అనధికార నిర్మాణాలను ఉపేక్షించబోమని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. పట్టాభిపురంలో నిర్దేశిత భవన నిర్మాణ ప్లాన్ లేకుండా, నిబంధనలు పాటించకుండా జరుగుతున్న నిర్మాణాన్ని కూల్చి వేయాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. స్థానిక పట్టాభిపురం, స్తంభాలగరువు, మిర్చి యార్డ్ రోడ్, వీఐపీ రోడ్లలో పర్యటించిన కమిషనర్ ఆయా ప్రాంతాల్లో అనధికార కట్టడాలు, రోడ్, డ్రైన్ ఆక్రమణలపై తీసుకోవాల్సిన చర్యలపై తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో జీఎంసీ నుంచి నిర్దేశిత భవన నిర్మాణ ప్లాన్ తీసుకోకుండా లేదా ప్లాన్‌కి భిన్నంగా నిర్మాణాలు చేస్తే పట్టణ ప్రణాళిక అధికారులు సదరు నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చి, చట్టప్రకారం కూల్చి వేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ ప్లాన్ మంజూరుకు అనేక నిబంధనలను సరళతరం చేసినప్పటికీ ప్లాన్ తీసుకోవడంలో నిర్లక్ష్యంగా ఉండే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్లు, డ్రైన్ల ఆక్రమణల తొలగింపుపై ఇప్పటికే పలు దఫాలు తెలియచేసినప్పటికీ కొందరు మారడం లేదని, అటువంటి ఆక్రమణలను తక్షణం తొలగించాలని ఆదేశించారు. ఆక్రమణల తొలగింపు వాహనాలు రాత్రి సమయాల్లో కూడా వార్డుల వారీగా మెయిన్ రోడ్లపై పర్యటించి, ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పర్యటనలో ఏసీపీ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో మ్యూటేషన్ సేవలు ప్రారంభం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో ఆటో మ్యూటేషన్ సేవలు శుక్రవారం నుంచి అమలులోకి వచ్చాయి. ఈ నూతన విధానం ద్వారా ఆస్తి రిజిస్ట్రేషన్ తర్వాత యజమాని పేరు మార్పులు, ఆస్తి పన్ను వివరాల నమోదు నిమిషాల వ్యవధిలో డిజిటల్ విధానంలో పూర్తవుతాయి. గతంలో ఈ ప్రక్రియ కోసం నగరపాలక సంస్థ, రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు తిరగాల్సి ఉండగా, ఇప్పుడు ఈ సేవలు పారదర్శకంగా, తక్కువ సమయంలో అందుబాటులో ఉంటాయి. కమిషనర్ అలీం బాషా, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కె.బాల గురవయ్యతో కలిసి మంగళగిరి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఈ విధానాన్ని పరిశీలించారు. ఈ సేవలు రాష్ట్రంలోని 17 నగరపాలక సంస్థల్లో అమలవుతున్నాయి, దీనివల్ల పౌరులకు సమయం ఆదా అవడమే కాక, వివిధ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. కమిషనర్ ఈ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు.

వితంతు పింఛన్లు పంపిణీ: ఎంపీపీ

విశాలాంధ్ర-దుగ్గిరాల: మండల కేంద్రమైన దుగ్గిరాలలో ఎన్టీఆర్ భరోసా కింద కొత్తగా 147 మంది వితంతు మహిళలకు పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీపీ షేక్ జబిన్ తెలిపారు. చిలువూరు గ్రామంలో శుక్రవారం పింఛన్లు మంజూరైన మహిళలకు ఇంటికి వెళ్లి పింఛన్లను అందజేశారు. మండలంలో అన్ని రకాల పింఛన్లు 9,145 మందికి ఇస్తున్నామని, వీటికి గాను రు 3.89 కోట్లు చెల్లిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు చెప్పారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షురాలు శ్రీ అనిత,సర్పంచ్ చిలువూరు మాణిక్యం, ఎంపీటీసీ మరియమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షుడు తోటకూర సీతారామయ్య, పంచాయతీ కార్యదర్శి శరత్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దళిత, బహుజన విద్యార్థుల బాధలు కనిపించవా?

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సంక్షేమ హాస్టళ్లలో కనీస సౌకర్యాలు కూడా లేక నరకయాతన అనుభవిస్తున్న దళిత, బహుజన వర్గాలకు చెందిన విద్యార్థుల బాధలు కూటమి ప్రభుత్వానికి పట్టడంలేదని వైఎస్సార్ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వినోద్ ఆరోపించారు. ఫలితంగా విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించలేకపోతున్నారని ఆయన విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ పిలుపు మేరకు గడచిన నాలుగు రోజులుగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ వసతిగృహాలు, గురుకుల విద్యాలయాలను స్టూడెంట్స్ యూనియన్ నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా వారి దృష్టికి వచ్చిన హాస్టల్ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని శుక్రవారం జిల్లా రెవెన్యూ అధికారి ఖాజాకు అందజేశారు. వినోద్ మాట్లాడుతూ మెస్ బిల్లులు, కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శిథిలావస్థకు చేరిన హాస్టల్ మరమ్మతుల కోసం నిధులు కేటాయించాలని, నాణ్యమైన ఆహారాన్ని అందిం చాలని, క్షీణించిన పారిశుధ్యం మెరుగు పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ స్టూడెంట్స్ యూనియన్ గుంటూరు నగర అధ్యక్షుడు రవీంద్ర నాయుడు, బాజీ, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షుడు అజయ్, గుంటూరు తూర్పు నియోజకవర్గ అధ్యక్షుడు సాజిద్, పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు గోపి, జిల్లా నాయకులు భాను, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కళ్లజోళ్ల పంపిణీ

విశాలాంధ్ర-తెనాలి : పెదరావూరులో జిల్లా పరిషత్ హైస్కూలు, తెనాలి పట్టణ చెంచురామానాయుడు మున్సిపల్ హైస్కూలులోని విద్యార్థిని విద్యార్థులకు రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో ఈదర రామారావు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఈదర వెంకట పూర్ణచంద్ కెన్యాలో స్థిరపడిన పెదరావూరు వాసి కొత్తపల్లి కృష్ణమోహన్ల ఆర్థిక సహాయంతో కళ్ళజోళ్ళ పంపిణీ కార్య క్రమం జరిగింది. రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఈదర వెంకటపూర్ణచంద్ మాట్లా డుతూ క్లబ్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈదర శ్రీనివాసరావు, మల్లాది అర్జున్, కన్నెగంటి మురళీకృష్ణ, ఆలపాటి కిరణ్‌చౌదరి, వీరవల్లి శ్రీధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాహనదారులకు కౌన్సెలింగ్

విశాలాంధ్ర-తెనాలి : డీఎస్పీ కార్యాలయం వద్ద సీజ్ చేసిన వాహన తనిఖీలలో వాహన యజమానులకు డిఎస్పీ జనార్ధనరావు కౌన్సిలింగ్ నిర్వహించారు. సీజ్ చేసిన వాటిలో సరైన నెంబర్‌ప్లేటు లేని అనేక వాహనాలను గుర్తించామని చెప్పారు. యజమానులు సరైన పత్రాలు కలిగి ఉండటంతో పాటు అందరూ నిబంధనలు పాటించాలని సూచించారు. పట్టణ పరిధిలో వాహనాల తనిఖీ కొనసాగుతుందని, వాహన తనిఖీలలో 150 బైక్‌లు సీజ్ చేసినట్లు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని అన్ని ప్రధాన కూడళ్లలో నాకాబందీ చేపట్టడం జరిగిందని, డ్రంక్ అండ్ డ్రైవ్‌తో పాటు మైనర్ డ్రైవింగ్, ట్రిబుల్ డ్రైవింగ్, నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు గుర్తించి సీజ్ చేశామన్నారు. వాహనదారులు సరైన పత్రాలు చూపి తీసుకు వెళ్లవచ్చని చెప్పారు.

రాజధాని రైతు కూలీ పెన్షన్లు మంజూరు

విశాలాంధ్ర-మంగళగిరి : గత వైసీపీ ప్రభుత్వం రాజధాని రైతు కూలీ పెన్షన్లను నిలిపివేసిందని వాటిని కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందని కృష్ణాయపాలెం గ్రామ టీడీపీ అధ్యక్షులు ఆవల రవికిరణ్ అన్నారు. రాజధాని ప్రాంత రైతు కూలీలకు పెన్షన్లు మంజూరైన నేపథ్యంలో ఆయన హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం కృష్ణాయపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఈపూరి పెద్దబ్బాయి, మంగళగిరి నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, మంగళగిరి మండలం రైతు ప్రధాన కార్యదర్శి తోట సాంబయ్య, మంగళగిరి మండల తెలుగు యువత అధ్యక్షులు ఈపూరి జయకృష్ణ, ఈపూరి రాజు, ఈపూరి బెనర్జీ, కట్టేపోగు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.వంద కోట్లతో 10 మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆస్పత్రులు ప్రారంభం

గుంటూరు: భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న కంటి చికిత్స కేంద్రాలలో ఒకటైన మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్స్ చెన్నైలో 10 కొత్త కంటి ఆస్పత్రులు/విజన్ సెంటర్లను ప్రారంభించడం ద్వారా తన కార్యకలాపాలను విస్తరించింది. రాబోయే రెండేళ్లలో చెన్నైలో కంటి ఆస్పత్రులు/విజన్ సెంటర్ల విస్తరణ కోసం రూ. 100 కోట్లు కేటాయించింది. ఈ విస్తరణతో మాక్సివిజన్ కంటి చికిత్స సేవలను మరింత మందికి అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. మాక్సివిజన్ ఐ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ జీఎస్‌కె వెలు, డాక్టర్ కాసు ప్రసాద్ రెడ్డి, మాక్సి

విజన్ చెన్నై క్లినికల్ %డ% అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి గణేష్, తమిళనాడు రీజినల్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ షిబు వర్కీ ఈ సందర్భంగా మాట్లా డుతూ రూ.100 కోట్లు పెట్టుబడితో, మాక్సివిజన్ చెన్నై అంతటా తమ నెట్‌వర్క్‌ను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మాక్సివిజన్ ఇప్పటికే తిరుచ్చి, మధురై, సేలం, తంజావూరు, కుంభ కోణం, పెరంబలూరులలో కంటి ఆసుపత్రులను నిర్వహిస్తోందన్నారు. చెన్నై, తమిళనాడు అంతటా అధునాతన,సమాజ-కేంద్రీకృత కంటి సంరక్షణను అందించాలనే తమ లక్ష్యాన్ని నెరవేర్చడానికి తమిళ నాడులోని అన్ని జిల్లాలు/పట్టణాలలోకి విస్తరించా లని కోరుకుంటోందన్నారు.

చెన్నైలో తొలిసారిగా ఎస్ ఐ ఎల్ కే ఎలిటా అనే నొప్పిలేని, ఫ్లాప్‌లెస్ లేజర్ విజన్ కరెక్షన్ విధానాన్ని మాక్సివిజన్ ఆవిష్కరించిందన్నారు. ఈ విధానం వల్ల కంటికి ఎలాంటి కోత (బ్లేడ్) లేకుండానే చికిత్స పూర్తవుతుంది. దీని ద్వారా రోగులు త్వరగా కోలుకోవడమే కాకుండా, డ్రై-ఐ వంటి సమస్యలు వచ్చే అవకాశాలు కూడా చాలా తక్కువ. ఈ అత్యాధునిక టెక్నాలజీని అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు చెప్పారు.

ఢిల్లీ సీఎంను కలిసిన ఆర్యవైశ్య సంఘీయులు

విశాలాంధ్ర-దాచేపల్లి : ఢిల్లీ సీఎం రేఖా గుప్తాను రాష్ట్ర ఆర్యవైశ్య సంఘీయులు కలిశారు. వారంతా ఆమెను అభినందించి ఘనంగా సన్మానించారు. వారిలో యువజన సంఘం అధ్యక్షుడు శబరి, వర్కింగ్ ప్రెసిడెంట్ కండె రాజేష్, యువమోర్చా అధ్యక్షుడు మిట్టా వంశీ, ఉపాధ్యక్షుడు కండె నాగేందర్, అదనపు ప్రధాన కార్యదర్శి మాశెట్టి సాత్విక్ రామ్, పల్నాడు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కాకరపర్తి లోకేష్, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి సింగంశెట్టి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి: వైసీపీ

విశాలాంధ్ర - వినుకొండ : మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహాన్ని మళ్లీ ఏర్పాటు చేయాలని వైసీపీ నాయకులు డిమాండ్ చేశారు. అక్కడి మహాత్మా గాంధీ విగ్రహాన్ని రాత్రికి రాత్రే మాయం చేశారని, ఎందుకు తొలగించారని వైసీపీ నాయకులు ప్రశ్నించారు. ఆ విగ్రహం ఎక్కడ ఉందో తెలపాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వంలో మహాత్మా గాంధీ విగ్రహానికి రక్షణ లేకుండా పోయింది. మహాత్మా గాంధీ విగ్రహంను ఎందుకు తొలగించారు. తొలగించిన విగ్రహం ఎక్కడ...? అని వారు ప్రశ్నించారు. ఈ విషయంపై స్పందించి వెంటనే మున్సిపల్ అధికారులు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. లేని యెడల వినుకొండ పట్టణంలో భారీ నిరసన చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ అభిమానులు, నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గత ప్రభుత్వం నిర్వాకంతో మున్సిపాలిటీకి 10 కోట్లు అప్పు: కమిషనర్

విశాలాంధ్ర - వినుకొండ : గత ప్రభుత్వం రాష్ట్రానికి 10 లక్షల కోట్లు అప్పు మిగల్చగా వినుకొండ మున్సిపాలిటీకి 10 కోట్లు అప్పు భారం పడిందని. ఆ అప్పును అధిగమించేందుకు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఎనలేని కృషి చేస్తున్నారని కమిషనర్ సుభాష్ చంద్రబోస్ అన్నారు. శుక్రవారం పెన్షన్ పంపిణీ కార్యక్రమం అనంతరం సభలో ఆయన మాట్లాడుతూ. మున్సిపాలిటీని తిరిగి గాడిలో పెట్టేందుకు శాసనసభ్యులు ప్రభుత్వంతో మాట్లాడి ఉన్న అప్పులను అధిగమిస్తున్నారని ఆయన అన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నాలుగున్నర కోట్లు అభివృద్ధి పనులు చేశామని. మరో ఆరు కోట్లు అభివృద్ధి పనులు చేయాల్సి ఉందన్నారు. పట్టణంలో దశాబ్దాల కాలంగా కాలవల్లో మురుగు తొలగించే పనులు అరకొరగా జరిగాయని, నూతన ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇప్పటికీ మురుగు కాలవల్లో రెండుసార్లు పూర్తిస్థాయిలో మురుగు తొలగించామన్నారు. గత పాలన, నేటి పాలనను ప్రజలు గమనిస్తున్నారని కమిషనర్ అన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల కేంద్రమైన పెదకూరపాడు 75 తాళ్లూరు తదితర గ్రామాలలో జరిగిన కార్యక్రమాలలో తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ అధికారి డాక్టర్ వెలుగొండ రెడ్డి మౌనిక, సూపర్‌వైజర్ హిమాంబి అన్నారు. శుక్రవారం 8వ అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాల అవగాహన ర్యాలీ నిర్వహించారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాపించడం ద్వారా ఆరోగ్యకరంగా ఉంటారని వారన్నారు. మండల వ్యాప్తంగా వారం రోజులు పాటు ఈ కార్యక్రమంలో జరుగుతుందన్నారు. ఎనిమిదవ సెంటర్ కార్యకర్త ప్రవంతి సామ్రాజ్యం అరుణకుమారి, గౌస్య, కుమారి దుర్గ శ్రీనివాసరావు, అహ్మద్, దిలీప్, కొల్లి లక్ష్మీనరసింహ, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలంలో 90 శాతం పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర-దుర్గి : మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు శుక్రవారం దాదాపు 90 శాతం పూర్తి చేసినట్లు ఎంపీడీఓ సత్య ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి పెన్షన్స్ పంపిణీ ప్రారంభం చేసి సాయంత్రం 5 గంటలలోపు 90 శాతం పూర్తి చేశామన్నారు. ఓబులేశునిపల్లెలో జరిగిన పెన్షన్ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఎన్ఆర్‌జీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్(డీఆర్‌డీపీ) ఎం.సిద్ద లింగ మూర్తి పాల్గొని పెన్షన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల నుంచి మండలంలో కొత్తగా 131 పౌజ్ పెన్షన్స్ మంజూరు అయ్యాయని, వాటిని కూడా ప్రతి గ్రామంలో కూటమి నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది కలిసి ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు అందజేశారు.

బందిపోట్ల కంటే ప్రమాదకర హంతకుడు జగన్

విశాలాంధ్ర-వినుకొండ: మద్యం అవినీతి కేసులో అడ్డంగా బుక్ అవుతున్న మాజీ సీఎం జగన్ రెడ్డి బందిపోట్ల కంటే ప్రమాదకరమైన హంతకుడని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ధ్వజమెత్తారు. 3,700కోట్ల అక్రమార్జన కోసం జే బ్రాండ్లు తాగించి 32వేల మంది ప్రాణాలు బలిగొన్నారని, 35 లక్షల మందిని ఆస్పత్రుల పాలు చేశారని అలాంటి వ్యక్తి నరహంతకుడు కాక ఏం అవుతారని ప్రశ్నించారు. శుక్రవారం నియోజకవర్గంలో పింఛన్ల పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ నెల్లూరులో జైలు దగ్గరకు వెళ్లి మొసలి కన్నీరు కార్చుతున్న జగన్ సోదరి లాంటి ప్రశాంతిరెడ్డిపై నీచమైన వ్యాఖ్యలు చేస్తే కనీసం ఖండించక పోవడం దుర్మార్గం కాక ఏంటని నిలదీశారు. మిథున్ రెడ్డిది అక్రమ అరెస్టని జగన్ అనడం విచిత్రంగా ఉందన్నారు. జగన్ అవినీతి ఆకలి కారణంగానే మిథున్ రెడ్డి జైలుకు వెళ్లారన్నది బహిరంగ రహస్యమన్నారు. వైకాపా ప్రభుత్వంలో జగన్ అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ధూళిపాళ నరేంద్ర, బీసీ జనార్ధనరెడ్డిపై తప్పుడు కేసులు పెట్టి వేధించారని, కూటమి ప్రభుత్వంలో మాత్రం ఆధారాలు ఉన్నవారిపైనే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జగన్ నిర్వాకాల వల్ల ఎంతమంది ఐఏఎస్‌లు జైలుకు వెళ్లారో మరిచిపోతే ఎలా? గతంలో శ్రీలక్ష్మి నుంచి ప్రస్తుతం ధనుంజయ్ రెడ్డి వరకు జగన్ వల్లనే జైలుకు వెళ్లారు ఇవన్నీ తెలుసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి ఏదైనా మాట్లాడే ముందు జగన్ గంగలో మునిగితే కనీసం కొంతైన పాప ప్రక్షాళన చేసుకున్నట్లు అవుతుందని ఎద్దేవా చేశారు.

వితంతు మహిళలకు కొత్త పింఛన్లతో అండ

రాష్ట్రంలో ప్రతినెల ఠంచనుగా పింఛన్లు ఇస్తున్నామన్న చీఫ్‌విప్ జీవీ 1వ తేదీని పండగ రోజుగా చేస్తున్నామన్నారు. ఏళ్లుగా పింఛన్లు రాని వితంతువులకు కొత్త పింఛన్లు అందించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు వారంతా జేజేలు పలుకుతున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు అర్జీలు పెట్టుకున్నా వారిని పట్టించుకున్న పాపాన పోలేదని, కాళ్లరిగేలా తిరిగినా ప్రయోజనం లేకపోయిందని

పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జీవీ

ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీయే ప్రభుత్వంలో ఆడపడుచుల కన్నీళ్లు తుడిచేందుకు వితంతు పింఛన్లు అందిస్తున్నామని, కొత్తగా రేషన్ కార్డులు కావాల్సిన వారూ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. వారిలో అర్హత ఉన్నవారు తర్వాత పింఛన్లకు కూడా అప్లికేషన్లు పెట్టుకోవచ్చన్నారు.

గాంధీజీ కాంస్య విగ్రహానికి రూ.లక్ష విరాళం

కారు వెళ్లడానికి అడ్డం వస్తున్నాయని పేదల ఇళ్లు కూల్చేసిన చరిత్ర కలిగిన మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఇప్పుడు విగ్రహాల పేరిట రాజకీయం చేయడం దుర్మార్గమన్నారు జీవీ. పట్టణ అవసరాలకు అనుగుణంగా అందరితో మాట్లాడి మున్సిపల్ అధికారులు గాంధీ విగ్రహం తొలగిస్తే రాద్ధాంతం చేయాలని చూస్తున్నారని... ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కొత్తగా కాంస్య విగ్రహం ఏర్పాటుకు ముందుకు రావడం కూడా అభినందనీయమన్నారు. అందుకు తాను కూడా రూ. లక్ష రూపాయలు విరాళం ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి షకీలా, జనసేన నాయకులు కె.నాగ శీను, టీడీపీ పట్టణ అధ్యక్షులు బొంకూరి రోశయ్య, పి.పూర్ణ, పివి. సురేష్ బాబు, కమిషనర్ ఎం.సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ స్థానానికి రెండు నామినేషన్లు

విశాలాంధ్ర-కారంపూడి: మండలంలోని వేపకంపల్లె ఎంపీటీసీ స్థానానికి శుక్రవారం రెండు నామినేషన్లు వచ్చినట్లు ఎన్నికల అధికారి సిద్దలింగమూర్తి తెలిపారు. ఎంపీటీసీ కోకా అక్కమ్మ మృతి చెందడంతో ఉపఎన్నిక నిర్వహిం చేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. అందులో భాగంగా వేపకంపల్లె నుండి బొల్నేడి కనకదుర్గశ్రీనివాసరావు, బొల్నేడి హైమావతి నామినేషన్లు వేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ నెల 12వ తేదిన ఎన్నిక నిర్వహించనున్నట్లు తెలిపారు.

మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర-దుర్గి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా నీటియాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్.సిద్దలింగమూర్తి ప్రారంభించారు. ఆయన ఓబులేశునిపల్లె గ్రామంలోని సచివాలయం వద్ద మొక్క నాటి నీరుపోశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్, టీడీపీ మండల కన్వీనర్ డి.జానికీరామయ్య, ఎంపీడీఓ సత్యప్రసాద్, ఏపీడీ కొరటా మల్లికార్జునరావు, కూటమి నాయకులు లింగా రమేష్, పసుమర్తి బుజ్జి, మాగులూరి శ్రీను, ఉన్నం మహేష్, బాలశ్రీను, వట్టికొండ వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంథ్రయ్య తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-మాచర్ల : తల్లిపాల వారోత్సవాలలో భాగంగా సీడీపీఓ తోట కృష్ణవేణి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. తల్లిపాలు శిశువుకి శ్రేష్టమైనవన్నారు. తల్లిపాలు అమృతంతో సమానమని, శిశువుకు 6 నెలల వయసు వచ్చేవరకు తల్లిపాలు వాడటం మంచిదన్నారు. ఈ నెల 7 వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తారన్నారు. సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : పట్టణంలోని 2, 3 సచివాలయాల పరిధిలో లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పంపిణీ చేశారు. పట్టణ టీడీపీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యేతోపాటు మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, కమిషనర్ ఐ.శ్రీనివాసరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆగస్టు నెల నుంచి నూతనంగా మంజూరైన వితంతు(స్పౌజ) పింఛన్లను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ తురక వీరాస్వామి, జనసేన మండల అధ్యక్షులు కామిశెట్టి రమేష్, బీజేపీ నేత వడ్లమూడి వెంకయ్యతోపాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయునికి వీడ్కోలు

విశాలాంధ్ర-దాచేపల్లి : ఇందిరానగర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు గరికపాటి హిట్లర్‌కు శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఇక్కడ ఎనిమిదేళ్లుగా పనిచేస్తున్న ఆయన సత్తెనపల్లి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా వీడ్కోలు పలుకుతూ సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు బందెల రమేష్, విద్యా కమిటీ చైర్‌పర్సన్ మాధవీలత, ఎస్టీయూ నేతలు చెట్టిపోగు ఏసురత్నం, బొల్లంపల్లి ఏసురత్నం, మందా రాజశేఖర్, సోమ వెంకట రమణారావు, సీహెచ్ రాములు పాల్గొన్నారు.

నిరుపేదలకు రూ.20 వేలు సహాయం

విశాలాంధ్ర-రెంటచింతల : నిరుపేదలకు సహాయమే మానవత్వమని స్థానిక అంబేద్కర్ కాలనీ పాఠశాల తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొన్న హెచ్ఎం లేళ్ళ శ్రీనివాసరావు అన్నారు. దాతలు గొట్టం నరేంద్రరెడ్డి, సతీష్ రెడ్డి, పద్మజ, శ్రీలత, కాశీ విశ్వనాథం, విష్ణువర్ధన్ సంయుక్తంగా పేద విద్యార్థులైన సంగీత, సాహస్, ప్రిన్స్‌లకు రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-రొంపిచర్ల : విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎంఈఓ డి.బ్రహేశ్వరరావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మాదక ద్రవ్యాలు నిరోధక కమిటీలు ఏర్పాటు, దూర విద్యా విధానంపై విద్యార్థులకు అవగాహన సమావేశం జరిగింది. ఎంఈఓ డి.బ్రహేశ్వరరావు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నివారణకు పాఠశాలల్లో కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. మాదక ద్రవ్యాలు వాడకం వల్ల మత్తుకు బానిస అయి, విచక్షణ జ్ఞానం కోల్పోయి సమాజానికి భారంగా మారతారని అన్నారు. విద్యార్థులు వీటిని సేవించడం వలన భవిష్యత్తులో సంఘ విద్రోహ శక్తులుగా మారతారని అన్నారు. విద్యార్థులు వీటికి దూరంగా ఉండే విధంగా ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు బాధ్యత వహించాలని అన్నారు. దూర విద్య ద్వారా పదవతరగతి, ఇంటర్, డిగ్రీ కోర్సులను అభ్యసించవచ్చునని అన్నారు. అనంతరం ఈ నెల 7 వరకు జరిగే తల్లి పాల వారోత్సవాలు గురించి తల్లులకు అవగాహన కలిగించారు. అనంతరం మాదక ద్రవ్యాల నిరోధక కమిటీ ఏర్పాటుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బియం సుభానీ, ఏఎస్సై కిషోర్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై పీ-4 కార్యక్రమాన్ని రుద్దరాదు..

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఉపాధ్యాయులపై పీ-4 కార్యక్రమాన్ని బలవంతంగా రుద్దరాదని ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె.కోటేశ్వరరావు, డైరీ కమిటీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు చెప్పారు. ఫ్యాప్టో భాగస్వామ్య ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన నరసరావుపేట గాంధీ పార్కు వద్ద శనివారం నిర్వహించనున్న ధర్నాకు సంబంధించి సన్నాహక సమావేశం పట్టణంలోని ఎస్టీయూ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ నూతనంగా అప్‌గ్రేడ్ అయిన స్థానాలను కోరుకున్న ఉపాధ్యాయులకు తక్షణమే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్ యాజమాన్యంలో పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలు తక్షణమే చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ పూల్ ద్వారా వెంటనే పోస్టింగులు ఇవ్వాలని కోరారు. 12వ వేతన సవరణ సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. 30శాతం మధ్యంతర భృతి ప్రకటించటంతోపాటు, రిటైర్ అయిన వారికి గ్రాట్యుటీ, కమ్యూటేషన్, లీవ్ ఎన్ క్యాష్‌మెంట్ ఇతర బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు 3 పెండింగ్ డీఏలను ప్రకటించి, డీఏ బకాయిలను, 11వ పీఆర్సీ బకాయిలను, సరెండర్ లీవ్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యలు పరిష్కరించి విద్యాశాఖలో ఉన్న అసంబద్ధతను తొలగించాలన్నారు. ఉపాధ్యాయులకు బోధన తప్ప ఈ బోధనేతర కార్యక్రమాలు లేకుండా చూడాలన్నారు. హెస్కూల్ ప్లస్ లలో వెంటనే ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టి, యధాతధంగా కొనసాగించాలన్నారు. ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్ల సాధన కోసం శనివారం పల్నాడు జిల్లా నరసరావుపేట లోని గాంధీ పార్క్ వద్ద ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఎస్టీయూ పల్నాడు జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య , పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి వి.జయప్రకాష్ నాదెండ్ల మండల అధ్యక్షుడు మక్బూల్ బాషా ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ ఎడ్లపాడు మండల అధ్యక్షుడు జి కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ చిలకలూరిపేట మండల అధ్యక్షులు బొంత రవి చిలకలూరిపేట మండల ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, సీనియర్ నాయకులు చావల మల్లేశ్వరరావు జిల్లా మహిళా కన్వీనర్ ఎం శారద తదితరులు పాల్గొన్నారు.

నేడు నరసరావుపేటలో ధర్నాను విజయవంతం చేయాలి

జగన్ వ్యాఖ్యలు సిగ్గుచేటు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తన వ్యాఖ్యలతో రాష్ట్రంలో అశాంతి రాజేస్తున్నారని, ఇటువంటి చర్యలతో సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి ప్రశ్నించారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ జగన్ మావాళ్లు, మీ ఎమ్మెల్యే, మంత్రుల ఇళ్లకు వెళ్లి హత్యలు చేస్తే ఏంటి పరిస్థితి అంటూ చేస్తున్న వ్యాఖ్యలు పార్టీ శ్రేణులను రెచ్చకొట్టే ప్రక్రియలో భాగమేనని, రానున్న రోజుల్లో ఆ పార్టీ అవలంభించనున్న అరాచకాలకు ఈ వ్యాఖ్యలే తార్కాణమన్నారు. ఐదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిన జగన్.. అసహనం ఎక్కువై అసవసర మాటలు మాట్లాడుతున్నారని, శాంతి భద్రతల సమస్య సృష్టించి అశాంతి రాజేయాలని యత్నిస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించటానికి కూటమి ప్రభుత్వం ఇటువంటి నాయకుల నోటికి తాళం వేయాల్సిన అవసరం ఉందన్నారు.

56 నూతన వితంతు పెన్షన్లు మంజూరు

విశాలాంధ్ర-గురజాల : గురజాల నగర పంచాయతీ పరిధి, మండల పరిధిలో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ చేపట్టారు. కూటమి ప్రభుత్వం నూతనంగా భర్త తదనంతరం భార్యకు వర్తించే స్పౌజ్ పెన్షన్లను మంజూరు చేసింది. దీనిలో భాగంగా గురజాల నగర్ పంచాయతీ పరిధిలో 56 పెన్షన్లు మంజూరు జరిగిందని కమిషనర్ వైవీల్ శివన్నారాయణ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు నేలపల్లి బొల్లయ్య, నెల్లూరు మల్లయ్య, ఆకుల పిచ్చయ్య గుప్తా, జంపని లింగారావు, పి.ప్రభాకర్ రావు, గూడూరు జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

గోగులపాడులో నూతన రేషన్ షాప్

విశాలాంధ్ర-గురజాల : తెలుగుదేశం పార్టీ విధేయులకు గుర్తింపుతో పాటు పదవులు వరిస్తున్నాయి. గురజాల నియోజకవర్గంలో మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్, పీఏసీఎస్ చైర్మన్ల పదవులు పార్టీ విధేయులకే దక్కాయి. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు స్థానికంగా పార్టీకి సేవలు అందించిన నాయకులు, కార్యకర్తలను గుర్తిస్తున్నారు. తాజాగా గురజాల మండలం గోగులపాడులో 40 యేళ్లుగా పార్టీకి విధేయుడుగా ఉన్న బీసీ సామాజిక వర్గానికి చెందిన ఓర్సు శ్రీనివాసరావుకు చౌక ధరల డిపో కేటాయించారు. శుక్రవారం డిపోను టీడీపీ నాయకులు ప్రారంభించి అభినందించారు. నూతనంగా మంజూరైన వితంతు పెన్షన్లు పార్టీ శ్రేణులు అందించారు. నీలకంఠా రెడ్డి, వీరారెడ్డి, సైదా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాసరావుకు, నాగార్జున సాగర్ ప్రాజెక్టు చైర్మన్ పులుకూరి కాంతారావుకు కృతజ్ఞతలు తెలిపారు.

దస్తావేజు పోయినది

గుంటూరు జిల్లా, పొన్నూరు మండలం, నిడుబ్రోలు, నేతాజీనగర్ 4వ లైను డోర్ నెం. 14-6-30 నివాసి కొండేటిమ గిరి బాబు, S/o.కొండేటిమ కొండయ్య పురఫ్ వినోబా అను నాకు చెందిన రిజిష్టరు విక్రయ దస్తావేజు నెం.10709/1986ను ది.25-07-2025న సదరు ఒరిజినల్ దస్తావేజు ఫోటోస్టాట్ కాపీలు నిమిత్తం మా ఇంటి నుండి పొన్నూరు ఐలాండ్ సెంటర్కు బైకుపై వెళ్ళుతుండగా మార్గమధ్యలో జారిపోయినది ఎంత వెతికినను దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాకు లేదా సెల్ నెం.8008587054కు తెలియ పరచగలరు.

పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యం: జవ్వాది

విశాలాంధ్ర-మంగళగిరి : కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సమ ప్రాధాన్యత ఇస్తున్నారని మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ అన్నారు. పెదవడ్లపూడి గ్రామంలో శుక్రవారం నూతనంగా మంజూరైన 23 మందికి పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యఅతిథిగా హాజరై పెన్షన్లను పంపిణీ చేసిన కిరణ్ చంద్ మాట్లాడుతూ పేదలకు ఆర్థిక స్వావలంబన చేకూర్చే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని తెలిపారు. సంవత్సరానికి రూ.34 వేల కోట్లు పెన్షన్ల కోసం పంచుతున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 64 లక్షల కుటుంబాలకు పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. సచివాలయ ఉద్యోగులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఒకటో తేదీన పెన్షన్ నగదును పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. వారి కళ్లల్లో ఆనందాన్ని నింపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదల రమేష్ బాబు, అన్నే చంద్రశేఖర్, యామినేని సుధాకర్, కఠారి సాంబయ్య, మొద్దుకూరి రమేష్ బాబు, జాలాది సందీప్, షేక్ బాజీ, చింతల ఏడుకొండలు, ఉల్లంగి శ్రీనివాసరావు, పావులూరి కోటేశ్వర రావు, పట్రా శ్రీనివాసరావు, బొర్రా శ్రీకాంత్, గుడిమెట్ల మల్లేశ్వరరావు, కొప్పాక ఓంకార్, షేక్ బాజీవలి, రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా పనిచేయండి: డీపీటీఓ

విశాలాంధ్ర-వినుకొండ: ఆర్టీసీ గ్యారేజ్ కార్మికులు, కార్యాలయ అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని పల్నాడు జిల్లా డిపిటిఓ టి.అజిత కుమారి కార్మికులకు సూచించారు. శుక్రవారం ఆమె వినుకొండ ఆర్టిసి డిపోను సందర్శించి గ్యారేజీలో అధికారులతో కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అజిత కుమారి మాట్లాడుతూ. గ్యారేజ్ కార్మికులు ఎక్స్ప్రెస్ బస్సులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి రూటుకు పంపాలని అన్నారు. అందరూ ఎటువంటి అరమరికలు లేకుండా సమన్వయంతో ఎవరి విధులు వారు నిర్వహించాలన్నారు. గ్యారేజ్ నుండి బస్సు ఎలా బయటకు వెళ్లిందో మరల అలాగే గ్యారేజ్ కి వచ్చే విధంగా బస్సులు కండిషన్ లో ఉంచాలని కోరారు. బస్సులు వివిధ రూట్స్ కు వెళ్ళినప్పుడు బస్సులు ఎక్కడ చెడిపోయి ఆగకూడదన్నారు. ప్రజలు ఆర్టీసీ నుండి పలు రకాలుగా ఎన్నో రాయితీలు పొందుతున్నారని. అందువల్లే ప్రజలు ఆర్టీసీని ఆదరిస్తున్నారని, వారి నమ్మకాన్ని మనం వమ్ము చేయకూడదన్నారు. అలాగే కార్మికులు ఉద్యోగులు ఆఫ్ డే రోజు కూడా కొంత సమయం ఆర్టీసీకి కేటాయించాలన్నారు. కాలం తీరిన బస్సులు నిలిపివేశామని అజిత కుమారి విలేకరుల సమావేశంలో తెలిపారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా 40 బస్సులు నిలిపివేయగా వినుకొండ డిపోలో పది బస్సులను నిలిపివేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ జె నాగేశ్వరరావు. ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్కే కాజా, యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-రొంపిచర్ల: గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు చేసిన సేవలు మరువలేనివని ఎండిఓ కె.మృత్యుంజబాబు అన్నారు.స్థానిక గ్రామ సచివాలయంలో గురువారం రాత్రి గ్రామ పంచాయతీ కార్యదర్శి రావిపాటి నాగేశ్వరరావు ఉద్యోగ విరమణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ సమావేశానికి గ్రామ మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎండిఓ కె.మృత్యుంజబాబు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శి గా నాగేశ్వరరావు తన ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహించారని అన్నారు. క్రమశిక్షణ, అంకిత భావంతో పని చేసి గ్రామ కార్యదర్శులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఉద్యోగ విరమణ చేయుచున్న ఆయన శేషజీవితం సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. అనంతరం నాగేశ్వరరావు దంపతులను గ్రామ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిప్పగుడిశ జయమ్మ, మాజీ సర్పంచ్ పల్లెల శివారెడ్డి,ఎన్ ఆర్ ఇజియస్ ఎపిఓ ప్రసాద్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ వాసవీ అమ్మవారికి కుంకుమ పూజలు

విశాలాంధ్ర-దాచేపల్లి : శ్రావణమాసంలో భాగంగా రెండో శుక్రవారం భక్తులు, మహిళలు వివిధ ఆలయాల్లో పూజలు నిర్వహించారు. దీనిలో భాగంగానే శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో కుంకుమ పూజలు చేశారు. శ్రీవీర్ల అంకమ్మ తల్లి ఆలయంతో పాటు పలు ఆలయాల్లో శ్రావణ మాసం పూజలు భక్తిశ్రద్ధలతో చేశారు.

నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

విశాలాంధ్ర-రెంటచింతల : వసతిగృహాలలో, పాఠశాలలోనూ నాణ్యమైన భోజనాన్ని బాలబాలికలకు అందించాలని మండల ప్రత్యేకాధికారి రాంబాలజీ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం బీసీ, ఎస్సీ వసతిగృహాలు, కస్తూర్బా, గిరిజన పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. సన్నం బియ్యం పంపిణీ చేసినందున పిల్లలు కూడా సంతృప్తిగా భుజిస్తున్నట్లు వివరించారు. ఆహార పదార్థాలను, బియ్యాన్ని వంట గదులు తనిఖీ చేశారు. వీరి వెంట ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంఈఓ శివనాగేశ్వరరావు ఉన్నారు.

లింకు దస్తావేజు పోయినది

గుంటూరు సిటి, పాత గుంటూరు, సత్యనారాయణస్వామి గుడి వీధి, డోరు నెం.16-17-50రు కాపురస్థులు తాడికోయిన సయోధన్ గారి భార్య పావని మధిర (సెల్:86395 15646) అను నేను తెలియజేయునది. నా పేరిటకు ది.03-04-2010న గుంటూరు ఎస్ఆర్ఓ నందు రిజిష్టరు కాబడిన దఖలు దస్తావేజు నెం.3180/2010 నకు లింకు దస్తావేజు అయిన విక్రయ దస్తావేజు నెం.3890/1992 ఒరిజినల్‌ను ఒక కవరులో పెట్టుకుని ది.10-07-2025న నా ఇంటి వద్ద నుండి పాత గుంటూరు, గాంధీబొమ్మ సెంటర్కు ఫోటోస్టాట్ సెంటర్కు టూవీలర్‌పై వెళ్ళుచుండగా మార్గమధ్యలో పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

బహిరంగ ప్రకటన

మా క్లయింటు అయిన జాలాది సీతారామ కోటేశ్వరరావు తండ్రి వీరయ్య 2)ఉమ్మనేని రవిబాబు S/o అమ్మారావు 3)ఉమ్మనేని రజనీకాంత్ తండ్రి అమ్మారావు 4)జాలాది శాంతిచైతన్య తండ్రి సీతారామ కోటేశ్వరరావు గార్ల ద్వారా పూర్తి సమాచారము పొంది ఇస్తున్న బహిరంగ ప్రకటన. మా క్లయింటు పిడుగురాళ్ళలో చైతన్య మినరల్ ఇండస్ట్రీస్ పార్టనర్‌షిప్ ఫరం పేరుతో జరుపు మెజాయిక్ చిప్స్,పొడరు వ్యాపారము ది.17.07.2025 నుండి నిలుపుదల చేయుటకు, నిర్ణయించుకొనియున్నారు. ఆ రోజు నుండి ఫరమునకు సంబంధించిన లావాదేవీలు అన్నియూ రద్దు అయినవి అని ఇందుమూలముగా తెలియజేస్తున్నాము. ఈ రోజు నుండి సదరు పార్టనర్ షిప్ ఫరము మనుగడలో లేదని, ఎవరైనను ఏలాంటి లావాదేవీలు ఉన్న యెడల ఈ రోజు నుండి వారం రోజుల్లోగా మా క్లయింట్‌కు లిఖితపూర్వకముగా తెలియజేయగలరు. గడువుతేది ముగిసిన తరువాత వచ్చు ఆక్షేపణలకు నా క్లయింట్స్ బాధ్యులు కారని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు,
యమ్. ఆంజనేయ శర్మ అడ్వకేట్ - High Court of A.P.
ఫ్లాట్ నెం.106, సి- బ్లాక్, సిరి గ్రీన్ జ్యూవెల్స్,
తాడేపల్లి - 522501, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
ఫోన్ : 9000969696

నోటీసు

మహారాజ శ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మాచర్ల
O.S. NO : 251/2020

పిటీషన్ :
కెనరా బ్యాంకు మాచర్ల వారి తరపున బ్రాంచ్ మేనేజర్ - వాది
మరియు
గద్దె శ్రీనివాస్ - ప్రతివాది
To,
గద్దె శ్రీనివాస్, తండ్రి శివ యోగానంద్, హిందూ, వయస్సు 44 సంవత్సరములు, ప్రైవేట్ ఎంప్లాయ్, R/o. డోర్ నెం. 14-2-666, సొసైటి కాలనీ, మాచర్ల, మాచర్ల మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబర్ దావాను వాది ప్లేయింట్ పరిహారార్థం, మీపై పై దావాను దాఖలు చేసి యున్నారు. పై నెంబర్ దావాను గురించి నీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనడం లేదు. కనుక పై నెంబరు దావాలో మీకుగల అభ్యంతరములను, మీరు స్వయంగా గాని లేక శ్రీ కోర్టువారి అన్ని ప్రశ్నలకు జవాబు ఇవ్వగల న్యాయవాది ద్వారా గాని ది.18-8-2025న పై కోర్టువారి యెదుట ఉదయం 10:30 గంటలకు హాజరుకావలెను. లేని యెడల దావాను మీ పరోక్షమున తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ : 18/8/2025

గండ్రకోట శ్రీనివాసరావు
వాది తరపున న్యాయవాది,
మాచర్ల - 522426.

నేడు, రేపు గుంటూరు జిల్లా గ్రామీణ విలేకరులకు పునశ్చరణ తరగతులు

విశాలాంధ్ర బ్యూరో - అమరావతి : ఆగష్టు నెల 2, 3 తేదీలలో గుంటూరు జిల్లా గ్రామీణ విలేకరులకు పునశ్చరణ తరగతులను సి.ఆర్.మీడియా అకాడమి నిర్వహిస్తున్నదని, ఈ కార్యక్రమాన్ని గ్రామీణ విలేకరులు సద్వినియోగం చేసుకోవాలని అకాడమి చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పునశ్చరణ తరగతులు తెనాలిలోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమం శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని, సభా కార్యక్రమం అనంతరం తరగతులు ప్రారంభం అవుతాయని తెలిపారు. రెండు రోజుల కార్యక్రమంలో తొలి రోజున 'సోషల్ మీడియా యుగంలో మీడియా పాత్ర, జర్నలిజంలో నైతిక నిష్ఠ, మీడియాలో నూతన ధోరణులు' అనే అంశాలపైన, రెండో రోజున 'విలేకరుల నుంచి డెస్క్ ఏం కోరుకుంటుంది, గ్రామీణ వార్తలు, కథనాలు, పత్రికా భాషలో మెళకువలు, స్మార్ట్ రిపోర్టింగ్' అనే అంశాలపై సీనియర్ జర్నలిస్టులు శిక్షణ ఇస్తారని చైర్మన్ తెలియజేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్నదే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పశ్చిమ గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం 52వ డివిజన్ చంద్రయ్య నగర్ లో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసి, వారితో ముచ్చటించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా స్పౌజ్ పెన్షన్లను మంజూరు చేయడం జరిగింది. పశ్చిమ నియోజకవ ర్గంలో కొత్త వితంతు పెన్షన్ 343 మంది లబ్ధిదారులు ఉన్నారు.పరిశీలకులు సింహాద్రి కనకాచారి, కార్పొరేటర్ శ్రీ వల్లి, రావెళ్ల వెంకటయ్య, మునగా గణపతి, నూకలమ్మ, కిట్టు, గోపి,మట్టు లక్ష్మయ్య, రామినేని రవి, మైనం లక్ష్మీ నారాయణ, మువ్వా వేణు, గుఱ్ఱం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీఆర్‌డీఏ కార్యాలయంలో మీడియాపై ఆంక్షలు

రాజధాని రైతుల ఆగ్రహం

విశాలాంధ్ర-తుళ్లూరు : సీఆర్‌డీఏ కార్యాలయంలో మీడియాపై ఆంక్షలు విధించడం వివాదాస్పదంగా మారింది. గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజల సమస్యలను కవర్ చేసేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధులను అసిస్టెంట్ కమిషనర్ తీవ్రంగా హెచ్చరించారని సమాచారం. తన అనుమతి లేకుండా ఫొటోలు, వీడియోలు తీయకూడదని స్పష్టం చేస్తూ, కవరేజ్ చేస్తే క్రిమినల్ కేసులు పెడతామని బెదిరించారు. దీంతో మీడియా ప్రతినిధులు చేసేదేమీ లేక కార్యాలయం నుంచి బయటకు వెళ్లిపోయారు. ఈ వ్యవహారంపై రాజధాని రైతులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తమ సమస్యలను చెప్పేందుకు వచ్చిన సమయంలో మీడియాపై ఈ విధమైన ఆంక్షలు ఏమిటని ప్రశ్నించారు. '8వ విడత నుంచి 10వ విడత వరకు కౌలు ఇవ్వలేదు. 11వ విడతలో సగం మందికే చెల్లింపులు జరిగాయి. మా వాయిస్‌ను బయటకు తీసుకెళ్లే మీడియాకే అడ్డుకట్ట వేస్తే, ప్రభుత్వాన్ని ఎలా ప్రశ్నించాలి?' అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రీవెన్స్ డే రోజు సీఆర్‌డీఏ కార్యాలయంలో రైతుల కోసం ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం గమనార్హం. మీడియా ప్రవేశాన్ని నిరాకరించడం పలు అనుమానాలకు తావిస్తోంది.

మాదక ద్రవ్యాల వినియోగంతో జీవితం నాశనం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: మాదక ద్రవ్యాల వినియోగం జీవితాలను నాశనం చేస్తుందని ట్రైనీ ఎస్ఐ శ్రీకాంత్ చెప్పారు. మండలంలోని పసుమర్రు ఎంకేజెడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం డ్రగ్స్ వద్దుబ్రో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒక సారి వాటికి అలవాటు పడితే బయటపడటం కష్టమౌతుందని వెల్లడించారు. డ్రగ్స్ కారణంగా సమాజంలో పలు అవాంఛిత సంఘటనలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్కూల్ హెచ్ఎం వై హనుమంతరావు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం నాయకులు గద్దే హరిబాబు, యార్లగడ్డ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సమావేశం

విశాలాంధ్ర-తాడికొండ : స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎండీఓ కె.సమతా వాణి శుక్రవారం తెలిపారు. ప్రభుత్వ అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు సకాలంలో సమావేశానికి హాజరుకావాలని కోరారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

9 నుంచి శంకర్‌విలాస్ బ్రిడ్జిపై రాకపోకలు నిలిపివేత

కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగర సమగ్రాభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి పనులు నిర్దేశిత కాల పరిమితితో వేగంగా జరగాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. నగరంలో జరుగుతున్న, చేపట్టనున్న అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు మొహమ్మద్ నసీర్, గల్లా మాధవి, బూర్ల రామాంజనేయులు, డిప్యూటీ మేయర్ షేక్ సజిలా తదితరులతో కలిసి నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ శంకర్ విలాస్ ఆర్‌ఓబీ నిర్మాణ పనుల్లో భాగంగా ప్రస్తుతం 2 పిల్లర్స్ కాంక్రీట్ పూర్తి అయ్యాయని, ఈ నెల 9 నుంచి బ్రిడ్జిపై రాకపోకలు పూర్తిగా నిలిపేసి, కూల్చివేత పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. నందివెలుగు రోడ్‌లోని ఆర్‌ఓబీ పనులు 10 రోజుల క్రితమే ప్రారంభమైనాయని, 8 నెలల గడువులో పూర్తి చేసేలా కాంట్రాక్టర్ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారని తెలిపారు. మణి హోటల్ సెంటర్‌లో కల్వర్ట్ నిర్మాణం చేయాల్సి ఉన్నందున ఆర్ అండ్ బీ అధికారులు రెండు రోజుల్లో అంచనాలు సిద్ధం చేసి, కల్వర్ట్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. నార్ల ఆడిటోరియం అభివృద్ధికి పీపీపీ విధానంలో ఇచ్చేందుకు ప్రభుత్వానికి వారు అడిగిన నివేదికను పంపుతామన్నారు. పీవీకే నాయుడు మార్కెట్ గతంలో చేసిన డిజైన్లు ఎవ్వరికీ నచ్చలేదు కనుక రివైజ్డ్ డిజైన్లను మేయర్, కమిషనర్, ఎమ్మెల్యేలు సంయుక్తంగా నిర్ణయించాలన్నారు. అసంపూర్తిగా ఉన్న గోరంట్ల వాటర్ ట్యాంక్ నిర్మాణ కాంట్రాక్టర్‌ను తొలగించి, నూతన కాంట్రాక్టర్‌కి పనులు కేటాయించడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. త్వరలో పార్క్‌లు, పచ్చదనం పెంపు, నగర సుందరీకరణపై దృష్టి సారించాలన్నారు. స్పష్టమైన ప్రణాళిక, సమన్వయంతో నగర అభివృద్ధే ధ్యేయంగా సమిష్టి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మైనార్టీ కమిటీ చైర్మన్‌గా నియమితులైన గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్‌ను కేంద్ర మంత్రి, ఎమ్మెల్యేలు అభినందించారు. శారదా కాలనీ రోడ్ విస్తరణలో ప్రభావిత 22 మంది భవన యజమానులకు రూ.50.22 లక్షల నష్టపరిహార చెక్‌లను అందించారు. సమావేశంలో ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

5న ధర్నాను జయప్రదం చేయండి: సీపీఐ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, విద్యుత్ చార్జీలు తగ్గించాలని వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ఈ నెల 5న లిబర్టీ థియేటర్ ఎదురుగా ఉన్న విద్యుత్ కేంద్రం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గుంటూరు నగరంలోని హనుమాన్ నగర్, ఏటీ అగ్రహారం, చుట్టుగుంట, స్వర్ణభారతి నగర్, మిషన్ ఫోరం తదితర ప్రాంతాలలో వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజా అవగాహన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న గౌతమ్ అదానీ అనుకూల విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. స్మార్ట్ మీటర్లను బిగించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బలవంతంగా మీటర్లు బిగించే ప్రయత్నం చేస్తే ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు కోట మాల్యాద్రి, మేడా హనుమంతరావు, నూతలపాటి చిన్న, మంగా శ్రీనివాసరావు, జంగాల చైతన్య, బి.వెంకటేశ్వరరెడ్డి, విరిగినేని వెంకటేశ్వర్లు, రెడ్డయ్య, సీపీఎం నగర కార్యదర్శి నళినీకాంత్, నాయకులు ముత్యాలరావు, నికల్సన్, శ్రీనివాసరావు, ఖాశిం వలి, ప్రజాపోరు నాయకులు పాటిబండ్ల కోటేశ్వరరావు, మేకల రవి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రతి సమస్యకు పరిష్కారమే లక్ష్యం: జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : వినతులతో వచ్చే ప్రజల ప్రతి సమస్యను పరిష్కరించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. అయిదేళ్ల వైకాపా ప్రభుత్వం ప్రజల సమస్యలు, అర్జీలను పూర్తిగా పట్టించుకోక పోవడమే ఇప్పటికీ ఎదురవుతున్న ఇబ్బందులకు కారణమన్నారాయన. వినుకొండ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా నిలిచింది. స్థానికుల నుంచి వచ్చిన పలు సమస్యలను అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించిన జీవీ ఆంజనేయులు, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రెవెన్యూ సమస్యలు, తాగునీటి సమస్యలు, రహదారుల మరమ్మతులు, విద్యుత్ సరఫరా లోపాలు, శాంతి భద్రతలకు సంబంధించి ఎక్కువగా వినతులు వచ్చాయి. మొత్తం 64 మంది తమ అర్జీలు సమర్పించారు. ప్రతి ఒక్క వినతిని ఓపికగా చదివి, సంబంధిత శాఖల అధికారులకు వాటిని పంపిస్తూ పరిష్కార సూచనలు ఇచ్చారు. ప్రజలకు అన్ని వేళలా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటున్నామని, ప్రజా దర్బార్‌ల ద్వారా నేరుగా సమస్యలు తెలుసుకుని తక్షణ స్పందన ఇవ్వాలన్నదే కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు విధానం అని పేర్కొన్నారు. ప్రజా దర్బార్ అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జీవీ ఆంజనేయులు, మళ్లీమళ్లీ వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టి శాశ్వత పరిష్కార మార్గాలు రూపొందించండి" అని ఆదేశించారు.

తల్లి పాలు బిడ్డకు ఆరోగ్యం : సీడీపీవో

విశాలాంధ్ర-పొన్నూరు: బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు తాగించడం వలన బిడ్డ ఆరోగ్యంగా జీవిస్తారని పొన్నూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఉమా మహేశ్వరి అన్నారు. శుక్రవారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాలలో తల్లులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ ఫిరోజ్ ఖాన్ తల్లులకు రొట్టెలు పంపిణీ చేశారు. ఆహార నియమాలు తదితర పద్ధతులపై అవగాహన కల్పించారు. ఐసిడిఎస్, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

జనరల్ నోటీసు

మహారాజశ్రీ గురజాల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)గారి కోర్టులో

I.P. No. 33 / 2025

బిట్వీన్ :

కన్నెబోయిన సైదులు ....పిటిషనర్

మరియు

నరాల నాగేశ్వర రావు మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్

To,

R1: నరాల నాగేశ్వర రావు, W/o. నరసింహ రావు, R/o. డోర్ నెం.1-50,గోపాల స్వామి గుడి ఎదురు, పులిపాడు గ్రామం, గురజాల మండలం, పల్నాడు జిల్లా.

R2: చిట్టెం రాఘవయ్య, S/o. వెంకటేశ్వర్లు, R/o. డోర్ నెం. 2-35,గంగమ్మ గుడి సెంటర్, పులిపాడు గ్రామం, గురజాల మండలం, పల్నాడు జిల్లా.

R3: మర్రి సాంబశివ రావు, S/o. అమరయ్య, R/o. డోర్ నెం. 2-39,మటం బజార్, పులిపాడు గ్రామం, గురజాల మండలం, పల్నాడు జిల్లా.

R4: లింగా రామచంద్రుడు, S/o. రామయ్య , R/o. డోర్ నెం. 2-47,కూరెలవారి బజార్, పులిపాడు గ్రామం, గురజాల మండలం, పల్నాడు జిల్లా.

R5:లక్ష్మీ సరస్వతి కోల్డ్ స్టోరేజ్, రెప్రెసెంటెడ్ బై ఇట్స్ మేనేజింగ్ ప్రొప్రియేటర్, మైలపల్లి సోమయ్య, R/o.డోర్ నెం. 2-50, వాగ్దేవి కాలేజ్ దగ్గర, గురజాల గ్రామం మరియు మండలం, పల్నాడు జిల్లా.

R6: తారకరామ కోల్డ్ స్టోరేజ్, రెప్రెసెంటెడ్ బై ఇట్స్ మేనేజింగ్ ప్రొప్రియేటర్, మద్దినేని రామ చంద్రయ్య, R/o.డోర్ నెం.2-55, వాగ్దేవి కాలేజ్ దగ్గర, గురజాల గ్రామం మరియు మండలం, పల్నాడు జిల్లా.

R7:పోట్ల నరసింహరావు, S/o.వెంకటేశ్వర్లు, R/o.డోర్ నెం.3-51,సొసైటీ ఆఫీసు ఎదురు, పులిపాడు గ్రామం, గురజాల మండలం, పల్నాడు జిల్లా.

R8: నవులూరి బుల్లిబ్బాయి, S/o. పకీరయ్య, R/o. డోర్ నెం. 4-16,బ్రహ్మామ గారి గుడి దగ్గర, పులిపాడు గ్రామం, గురజాల మండలం, పల్నాడు జిల్లా.

R9: మొక్కపాటి నాగేశ్వరరావు, S/o. రామచంద్రయ్య, R/o. డోర్ నెం. 4-76, వీరభద్రుని గుడి ఎదురు, పులిపాడు గ్రామం, గురజాల మండలం, పల్నాడు జిల్లా.

R10:పత్తిపిప్పల వెంకటేశ్వర్లు, R/o. డోర్ నెం. 5-79, కొప్పునూరు గ్రామం, మాచర్ల మండలం, పల్నాడు జిల్లా.

R11:కన్నెబోయిన గంగరాజు, S/o. నాగయ్య, R/o. డోర్ నెం. 6-73,పులిపాడు గ్రామం, గురజాల మండలం, పల్నాడు జిల్లా.

R12: కొసరాజు వెంకట సుబ్బారావు, S/o. పాపయ్య శాస్త్రి, R/o. డోర్ నెం. 8-23,కారంపుడి రోడ్, %TVS% షోరూమ్ ప్రక్క బజార్, MDO ఆఫీసు ఎదురు, గురజాల గ్రామం మరియు మండలం, పల్నాడు జిల్లా.

R13: అఫిషియల్ రిసీవర్, డిస్ట్రిక్ట్ కోర్ట్ కాంప్లెక్స్, గుంటూరు.

పై నెంబర్ ఐ.పి. లోని పిటిషనర్ తనను ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పిటిషన్ దాఖలు చేసియున్నందున సదరు పిటిషన్‌పై ఎవరైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొన వలసినదిగా కోరుతూ శ్రీ కోర్ట్ వారు జనరల్ నోటీస్ నిమిత్తం ది.13-08-2025 వాయిదా వేసినారు. కావున ఆ రోజు ఉ॥గం. 10:30ని॥లకు స్వయంగా కానీ లాయర్ గారి ద్వారా కానీ శ్రీ కోర్ట్ వారి ఎదుట హాజరై తమకు గల ఆక్షేపణలు తెలియచేయగలరు, లేని ఎడల మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదా తేది:13-08-2025.

పేరుపోగు సురేష్, పిటిషనర్ తరపు న్యాయవాది, గురజాల.

ఉపాధ్యాయ నియామక సమస్యలపై విద్యాశాఖ తక్షణ చర్యలు

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయ నియామక సమస్యలపై విద్యాశాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రైవేట్ రికగ్నైజ్డ్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రభాకర్ రావు మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువచ్చేలా వ్యవహరిస్తూ కోర్టు తీర్పు పట్టించుకోకుండా ఎయిడెడ్ పాఠశాలల్లో ఉపాధ్యాయ నియామకాల పరీక్షలు ఆఫ్లైన్ విధానంలో నిర్వహించాలని కోర్టు ఉత్తర్వులు ఉన్నా ఆన్లైన్ విధానంలో నిర్వహించారన్నారు.ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయ నియామకాల్లో జీవో నెంబర్ 1లోని మార్గదర్శకాలను పాటించలేద న్నారు. విద్యాశాఖ అధికారులు రూల్స్ కి విరుద్ధంగా చేపట్టిన నియామక పద్ధతులను ఇతర అంశాలను పాఠశాల యాజమాన్యం కోర్టు దృష్టికి తీసుకువెళ్లారన్నారు. కొన్ని కేసులు కంటెంప్ట్ స్టేజీలో ఉన్నాయన్నారు.కోర్టు ఉత్తర్వులను లెక్కచేయకుండా విద్యాశాఖ,పాఠశాల యాజమాన్యాలను ఇబ్బంది పెడుతు ఎయిడెడ్ పాఠశాలలను మూసి వేయించే దిశగా ప్రయత్నాలు చేస్తూ ఉన్నారు ఇటువంటి కార్యక్రమాలన తక్షణమే నిలిపివే యాలని డిమాండ్ చేశారు.కోర్టు ఆదేశాల ప్రకారం,జీవో-1లో పేర్కొన్న విధంగా ఆఫ్లైన్ విధానంలో ఇంతకుముందే నోటిఫికేష ఇచ్చి ఉద్యోగ దరఖాస్తుల స్వీకరించి పరీక్షలు నిర్వహించడానికి ఎదురుచూస్తున్న యాజమా న్యాల మిగిలిన ఎయిడెడ్ పోస్టులను వెంటనేభర్తీ చేయాలన్నారు. దశాబ్దా లుగా వెనుకబడిన వర్గాలకు నాణ్యమైన విద్యను అందిస్తున్న సహాయ పాఠశా లల వారసత్వా గచడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలన్నా ముఖ్య మంత్రి,విద్యాశాఖ మంత్రి పాఠశాలల సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ కె.రవి చంద్రశేఖర్,ఉపాధ్యక్షులు ఎమ్.రవీంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఫోటో మెయిల్‌లో శేషు-5అని ఉంది.

నగరంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : జూలై 25 నుండి 31 వరకు మూడు సర్కిల్స్ పరిధిలో 907.83 కేజీల సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ సీజు చేసి రూ.3,45,700 జరిమాన వసూలు చేసినట్లు చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు తెలిపారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం కచ్చితంగా అమలు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు సీఎంఓహెచ్ ఆధ్వర్యంలో నగరంలోని 3 సర్కిల్స్ పరిధిలోను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేదంపై తనికీలు నిర్వహించారు. అందులో భాగంగా సర్కిల్-1 పరిదిలో 3 టీములు, సర్కిల్-2లో 3 టీములు సర్కిల్-3లో 4 టీములు మొత్తం పది టీములు ఏర్పాటు చేసి సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ వాడకం, అమ్మకంపై ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం ప్లాస్టిక్ అంతానికి ప్రతిరోజూ వారికి కేటాయించిన ఏరియాల్లో తిరుగుతూ ప్లాస్టిక్ వాడకం, అమ్మకం, హోల్‌సేల్ షాపుల్లో తనిఖీ చేసి వారి దగ్గర ఉన్న సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను సీజ్ చేశారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ రహిత కార్యాలయంగా నగరపాలక సంస్థ ఉండాలని కమిషనర్ ఆదేశాలను అనుగుణంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ కచ్చితంగా నిషేధించాలని సిబ్బందికి నగరపాలక సంస్థ ప్రధాన, జోనల్ కార్యాలయాల్లో అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకార బయోడిగ్రేడబుల్ కవర్లు మాత్రమే వాడాలని, ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడటం వల్ల అనేక రకమైన అనారోగ్య సమస్యలు కలుగుతు ందని, సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ కవర్లలో వేడివేడి పదార్థాలు లైన కాఫీ, టీ, కర్రీ పాయింట్లు అన్ని పోట్ల ఇవి వినియోగిస్తున్నట్లు గుర్తించారు.పశు పక్షాదులు వాటిని తినటం వలన, నదుల్లో కలపటం వల్ల జలచరాలకు కూడా ఇబ్బంది కలుగుతుందని ప్రజలు గమనించి సహకరించాలని వ్యాపారస్తులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం లేదా అమ్మకంపై మొదటిసారి చట్ట ప్రకారం జరిమాన విధించటం, రెండోసారి దానికి రెట్టింపు విధించటం, మూడోసారి షాపు లైసెన్సును రద్దు చేయటం జరుగుతుందని హెచ్చరించారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

- ఆధునిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి
- ఇండియన్ నెఫ్రాలజీ సొసైటీ సదరన్ చాప్టర్ వార్షిక సదస్సు ప్రారంభోత్సవంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్
- ఎస్ఎస్ కన్వెన్షన్‌లో మూడు రోజుల సదస్సు ప్రారంభం
- దక్షిణాది రాష్ట్రాల నుంచి 600 మంది ప్రతినిధులు హాజరు

విశాలాంధ్ర - విజయవాడ (లబ్బీపేట) : ఆధునిక వైద్య విజ్ఞానాన్ని అందిపుచ్చుకుని, ప్రజలకు మరి ంత మెరుగైన సేవలందించాలని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్ర శేఖర్ అన్నారు. ఇండియన్ నెఫ్రాలజీ సొసైటీ సదరన్ చాప్టర్ 44వ వార్షిక సదస్సు నగరంలోని ఎస్ఎస్ కన్వెన్షన్ నందు శుక్రవారం ప్రారంభ మైంది. మూడు రోజుల పాటు జరగనున్న ఈ సద స్సును ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్, ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ డి. శ్రీహరిరావు, ప్రఖ్యాత నెఫ్రాలజిస్టు డాక్టర్ నలమాటి అమ్మన్న తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఆధునిక వైద్య చికిత్సా విధానాలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, నవీన ఔషధాల గురించి అవగాహన పెంపొందించుకునేందుకు ఈ సదస్సు చక్కటి వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు లభించేలా కృషి చేయాలని, మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు వైద్య చికిత్సలను చేరువ చేయాలని పిలుపునిచ్చారు. వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలని డాక్టర్ చంద్రశేఖర్ సూచించారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ డి. శ్రీహరి రావు మాట్లాడుతూ, ప్రతిష్టాత్మ కమైన ఈ సదస్సును నిర్వహిస్తున్న ఆంధ్రదేశ్ నెఫ్రాలజీ సొసైటీకి అభినందనలు తెలియజేశారు. ప్రజలకు అంతర్జాతీయ ప్రమాణాలతో నెఫ్రాలజీ చికిత్సలను అందించేందుకు, ఆధునిక వైద్య చికిత్స లకు సంబంధించి వైద్యులు నైపుణ్యత పెంపొంది చు కునేందుకు ఈ సదస్సు వేదికగా నిలుస్తుందని వివరించారు. వివిధ అంశాలపై నిపుణులు ప్రసంగిస్తారు. కార్యక్రమంలో ఐఎస్ఎన్ సదరన్ చాప్టర్ వార్షిక సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ డాక్టర్ జి. శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్‌గా ప్రశాంత కుమార్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ రైల్వే డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్‌గా బి. ప్రశాంత కుమార్ (ఐఆర్‌టిఎస్) శుక్రవారం డివిజనల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈయన మెకానికల్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేట్ చేసి భారతీయ రైల్వేలలో అనేక కీలక బాధ్యతలు చేపట్టారు.చక్రధర్‌పూర్ డివిజన్‌లోని ఏరియా మేనేజర్ దంగువాపోసిబీ చక్రధర్‌పూర్ డివిజన్‌లోని డివిజనల్ కమర్షియల్ మేనేజర్‌బీ ఖరగ్‌పూర్ డివిజన్‌లోని డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ (మూవ్ మెంట్)బీ సౌత్ ఈస్టర్న్ రైల్వేలోని ప్రధాన కార్యాలయం, డిప్యూటీ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వేలోని గుంతకల్ డివిజన్‌లోని సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ వంటి విభిన్న ముఖ్యమైన పదవులను నిర్వహించారు. చురుకైన భద్రతా ప్రచారాలు, ఇంటెన్సివ్ ఫీల్డ్ తనిఖీలు, భద్రతా ఆడిట్ విధానాల అమలు చేశారు.ప్రస్తుతం డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్‌గా పనిచేస్తున్న రాంబాబు వావిలపల్లి ఇదే డివిజన్‌లో సీనియర్ డివిజనల్ సేఫ్టీ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

సామ్‌సంగ్, స్టార్టప్ ఇండియా మధ్య అవగాహన ఒప్పందం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, దేశంలోని మారుమూల ప్రాంతాల నుండి యువ ఆవిష్కర్తలకు సాధికారత కల్పించడానికి, సామ్‌సంగ్ ఫర్ టుమారోతో దేశ స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి భారత ప్రభుత్వ ప్రధాన చొరవ స్టార్టప్ ఇండియాతో ఒక వ్యూహాత్మక అవగాహన ఒప్పందం పై సంతకం చేసింది. సామ్‌సంగ్ సాల్వ్ ఫర్‌టుమారో, స్టార్టప్ ఇండియా ఇంక్యుబేషన్, మెంటర్‌షిప్, విధాన మద్దతు బలమైన జాతీయ పర్యావరణ వ్యవస్థను మిళితం చేస్తుంది. మౌలిక సదుపాయాలు, నిపుణుల మార్గదర్శ కత్వం, మార్కెట్ లింకేజీలు, నిధుల అవకాశాలను అందించడం ద్వారా ముఖ్యంగా ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి నగరాల నుండి అధిక సామర్థ్యం గల ప్రతిభను గుర్తించి పెంపొందించడం ఈ భాగస్వామ్యం లక్ష్యమని సామ్‌సంగ్ సౌత్‌వెస్ట్ ఆసియా కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్పీ చున్ పేర్కొన్నారు.

మదినలరించిన సినీ గీతాలాపన

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: సుశీల్ మీడియా ఎంటర్టైన్మెంట్ సారధ్యంలో ఎమ్ఎస్ బాబు ఆర్కెస్ట్రా నిర్వహణలో పోతర్లంక రవికుమార్ పర్యవేక్షణలో పద్మ విభూషణ్ కెజె ఏసుదాస్ పాడిన పాటలతో శుక్రవారం సాయంత్రం హనుమంతరాయ గ్రంథాలయం హాలులో జరిగిన సినీ సంగీత విభావరి ఆద్యంతం శ్రోతల మదినలరిస్తూ సాగింది. గాయనీ గాయకులుగా రమణి, సుజాత, భారతి, సుశీల్ కుమార్, చంద్రశేఖర్, జయప్రభులు పలు చిత్రాలలో జేసుదాస్ పాడిన పాటలను పాడి వినిపించారు. వ్యాఖ్యాతగా కె అశోక్ ఆనంద్ వ్యవహరించగా కార్యక్రమ నిర్వహణ కారుమంచి రాజు చేశారు.

భరోసా పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర - గుడివాడ : రాష్ట్ర ప్రభుత్వం పేదలకు భద్రత కల్పిస్తూ నూతనంగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను శుక్రవారం అందజేశారు.స్థానిక 25వ వార్డులో ఎన్‌టీఆర్ భరోసా పింఛనలను టిడిపి నాయకులు దారపురెడ్డి మహేశ్వరరావు, దారపురెడ్డి శేషు, కోసూరి అనిల్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు. రూరల్ మండలంలోని మల్లాయిపాలెంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పంపిణి చేస్తున్న కార్యక్రమాన్ని ఎంపిడివో కృష్ణాప్రసాద్, టిడిపి నాయకులు అందజేశారు.

బిడ్డకు 6నెలల వరకు తల్లిపాలు పట్టించాలి

విశాలాంధ్ర - గుడివాడ : ప్రతి తల్లి బిడ్డకు 6నెలల వరకు పాలను అందింస్తే బిడ్డ ఆరోగ్యంగా ఉంటా రని సిడిపివో విజయ ఫ్లోరెన్స్ అన్నారు. శుక్రవారం స్థానిక 25వ వార్డులోని పెద్దఎరికిపాడు మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్‌లోని అంగన్‌వాడీ కేంద్రలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాల ఘనంగా నిర్వహించారు. సూపర్‌వైజర్ జయంతితో కలసి సిడిపివో విజయఫ్లోరెన్స్ మాట్లాడుతూ బాలింతలకు, గర్భవతులకు అంతరాలను పురించి తల్లి పాలను ప్రోత్సహించాలన్నారు. 6నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాల న్నారు. తరువాత ఆదనపు ఆహారంలో 2సం॥లు వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టించాలన్నారు. తల్లి పాలు బిడ్డ హక్కున్నారు. కర్యక్రమంలో హెచ్ఎం ఆళ్వారమ్మ, అంగన్‌వాడీ టిచర్లు ఎం.ఎం లలితమణి, ప్రమీలారాణి, ఎం.అరుణకుమారి. ఎం.నవ్య, పి.చల్లమ్మ, ఎసిడియస్ సిబ్బంది, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

దోమల నిర్మూలనకు ఫ్రైడే-డ్రై డే

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో దోమల నివారణకు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగర పాలక ప్రజారోగ్య అధికారులు శుక్రవారం 40 డివిజన్‌లోని, గాంధీ బొమ్మ సెంటర్, విద్యధరపురం, ప్రభుత్వ బాలికల హాస్టల్ నందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కీటక జనిత వ్యాధుల అవగాహనలో భాగంగా వివిధ రకాల దోమ కాటు వలన కలిగే వ్యాధులపై, దోమ జీవిత చక్రము దశలు, దాని నివాస ప్రాంతాలను వివరించారు. ప్రాణాంతకమైన డెంగ్యూ వ్యాధిని కలిగించే ఈడీస్ దోమ, మన ఇల్లు పరిసరాల్లోని చిన్న చిన్న నీటి వనరులలో ఒక్కో దోమ సుమారు 200 గుడ్లు పెట్టి వృద్ధి చెందుతుందని, అలాగే మూతలు లేని ఇల్లు, ఇంటి పరిసర నీటి నిల్వల్లో అనాఫిలస్ దోమ గుడ్లు పెట్టి వృద్ధి చెందుతుందని, ఇది మలేరియా వ్యాధి కారకమవుతుందని, వీధి కాలువల్లోని మురుగు నీటిలో బోదకాలు వంటి వ్యాధులు కలిగించే క్యూలెక్స్ దోమ వృద్ధి చెందుతుందని, క్యూలెక్స్ దోమ కాటు వలన బోధ వ్యాధి వస్తుందని తెలిపారు. ఇంటి పరిసరాల్లోని నీటి నిల్వల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం గరపాలక సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అర్జునరావు జండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో నగరపాలక సంస్థ బయాలజిస్ట్ కామేశ్వర రావు, సహాయ వైద్యాధికారి అన్నపూర్ణ, శానిటరీ సూపర్వైజర్, మలేరియా ఇన్స్పెక్టర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, పారిశుద్ధ్య సిబ్బంది, సబ్ యూనిట్ ఆఫీసర్ పర్యవేక్షణలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాగ్గేయకారుడు పీవీ రమణకు సువర్ణ కంకణధారణ, గద్దర్ అవార్డు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గత పాతిక సంవత్సరాలుగా పాటే ప్రాణంగా జీవిస్తున్న ప్రజా వాగ్గేయకారుడు పీవీ రమణకు సంస్కృతి(సంగీత, సాహిత్య, నృత్యం, నాటక సంస్థ వ్యవస్థాపకులు సర్రాజు బాలచందర్, అమరావతి పరిరక్షణ సమితి కన్వీనర్ పీవీ మల్లికార్జునరావుల ఆధ్వర్యంలో 3న సాయంత్రం 6 గంటలకు స్థానిక బ్రాడీపేట సీపీఎం కార్యాలయం, కొరటాల సమావేశ మందిరంలో 'సువర్ణ కంకణ ధారణ, గద్దర్ అవార్డు'ను ప్రధానం చేస్తున్నట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. సభాధ్యక్షులుగా పీవీ మల్లికార్జునరావు వ్యవహరిస్తారని విశిష్ట అతిథిగా మాజీ మంత్రి, వేమూరి శాసనసభ్యులు నక్కా ఆనందబాబు, ఆత్మీయ అతిథిగా ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, గౌరవ అతిథులుగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ, ప్రజాకవి పైడి జయరాజ్, డాక్టర్ ముత్తవరపు సురేష్ బాబు, రాంపల్లి రమేష్, డాక్టర్ పోలే ముత్యం, ఎస్.బాలస్వామి పాల్గొంటారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి చంద్ర నాయక్, రంగం ప్రజా సంస్కృతిక వేదిక ఆర్.రాజేష్, ప్రజా గాయకులు నూకతోటి శరత్, కె.లెనీన, పి.వెంకట్ రెడ్డి, జయరావు, ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల ప్రజా గాయకులు పాల్గొని చైతన్య గీతాలు ఆలపిస్తారని తెలిపారు. నగరంలోని ప్రజా గాయకులు, కళాకారులు, కవులు, సాహిత్యవేతలు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు.

ప్రజా సంక్షేమమే మా అజెండా: ఎమ్మెల్యే భాష్యం

విశాలాంధ్ర-అమరావతి : రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని మండల కేంద్రమైన అమరావతిలోని మాలపల్లిలో అదేవిధంగా అమరావతి మండల పరిధిలోని మల్లాది గ్రామంతో పాటు వివిధ గ్రామాలలో సూపర్ సిక్స్‌లో భాగంగా మంజూరైన నూతన పెన్షన్‌లను పెన్షన్‌దారులకు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనకబడిన కుటుంబాలను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ముందు వరుసలో నిలుస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమమే అజెండాగా పనిచేస్తూ ప్రజలలో ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకోవటమే మా లక్ష్యమని భాష్యం ప్రవీణ్ అన్నారు. అనంతరం అమరావతిలోనే మాలపల్లిలో అలాగే మండల పరిధిలోని మల్లాది కాలం గ్రామంలో నూతన నూతన పెన్షన్ లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీడీఓ టి.పార్వతి, ఎంపీపీ మేకల హనుమంతరావు, గొట్టం రాధా, రామకృష్ణ, వసంతరావు పాల్గొన్నారు.

మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని నిడమర్రు గ్రామానికి చెందిన కట్టెపోగు మాణిక్యం(85) శుక్రవారం మృతి చెందారు. ఆమె భౌతికకాయాన్ని ఉయ్యూరు నరేంద్ర రెడ్డి సందర్శించి నివాళు లర్పించారు. అనంతరం శ్రీ ఉయ్యూరు నాగిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ రూ.5 వేలు, మాణిక్యం కుటుంబ సభ్యులకు ట్రస్ట్ ప్రతినిధి ఉయ్యూరు నరేంద్రరెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు చారిటబుల్ ట్రస్టు సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కె.రాజు, రవితేజ, కె.శ్యామ్, కె.కోటేశ్వరరావు, కె.బుల్లెఅబ్బాయి, కె.శేషగిరి, కె.నీలాంబరం తదితరులు పాల్గొన్నారు.

రేపు 'హోమియోపతి వైద్య విధానం'పై సమగ్ర అవగాహన సభ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో ఈ నెల 3 ఆదివారం ఉదయం 11 గంటలకు 'హోమియోపతి వైద్య విధానం'పై సమగ్ర అవగాహన సభ జరుగుతుందని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవగాహన సభకు ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ కోటపాటి నాగేశ్వరరావు ప్రధాన వక్తగా పాల్గొని నేటి కాలమాన పరిస్థితులకు హోమియో వైద్య విధానం ఏవిధంగా తోడ్పడుతుంది..నేటి సమాజ ఆరోగ్యానికి ఏవిధంగా దోహదం చేస్తుందో తెలుపుతారన్నారు. హోమియోపై ఉన్న సందేహాలను నివృత్తి చేస్తారని, గత 30 సంవత్సరాలుగా హోమియో వైద్యంలో విశేష అనుభవం గడించిన డాక్టర్ నాగేశ్వరరావు ఆరోగ్య ప్రసంగ కార్యక్రమానికి ఆరోగ్యాభిలాషులందరూ హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రహదారుల పక్కన చెత్త వేయరాదు

విశాలాంధ్ర-నూజెండ్ల: జిల్లా పంచాయతీ ఆఫీసర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఉదయం 6.30 గంటలకే గార్బేజ్ కలెక్షన్ చేపట్టడం జరుగుతుందని డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని గురుప్పనాయుడుపాలెం, పమిడిపాడు, కంభంపాడు గ్రామాలలో పర్యటించి రహదారులు ప్రక్కన గార్బేజి లేకుండా చూడాలని క్లాప్ మిత్రులు కలెక్షన్ చేసిన గార్బేజిని ఎస్ డబ్ల్యూ పిసి దగ్గర డంపు చేయాలనే సూచనలు చేశారు. డిప్యూటీ ఎంపీడీవోతో పాటు పంచాయతీ కార్యదర్శులు హస్సన్ పిరా, బాలకోటేశ్వరావు, నాగూర్ లాలు ఉన్నారు.

పునరుజ్జీవం దిశగా మానససరోవర్: పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఎన్టీఆర్ మానససరోవర్ ప్రాజెక్ట్ పునరుజ్జీవం గుంటూరుకు గర్వకారణం కావాలి. ఈ ప్రాంతం పర్యావరణ పరిరక్షణకు, పర్యాటక అభివృద్ధికి, ప్రజల జీవనశైలిలో మార్పునకు మార్గదర్శకంగా నిలవాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు శివారులోని ఎన్టీఆర్ మానససరోవర్ పార్కును స్థానిక ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్‌తో కలిసి పెమ్మసాని చంద్రశేఖర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ కలసి నిర్మించిన కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అభివృద్ధి లక్ష్యాల ఫలితంగా గుంటూరులో పలు చారిత్రక ప్రాజెక్టులు తెరమీదికి వస్తున్నాయని, ప్రజల తరపున, ముఖ్యంగా పేద ప్రజల తరపున ఈ నేతల నిబద్ధతకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బాగానే అభివృద్ధి పొందిన మానససరోవర్, తదుపరి ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల పిచ్చిమొక్కలతో నిండి, నీటి నిల్వలు తగ్గిపోయాయి, రహదారులు మూసుకుపోయాయి. ఒకప్పుడు విజయవాడ నుంచి కూడా ప్రజలు వారాంతం కుటుంబ, స్నేహిత సమేతంగా వచ్చి ఆనందించేవారని, ఈ ప్రాంతాన్ని తిరిగి పునరుద్ధరించేందుకు ఇప్పుడు కూటమి ప్రభుత్వం నూతనంగా కసరత్తు ప్రారంభించింది. గుంటూరు నగరానికి సమీపంలో సుమారు 50 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ చెరువును సుస్థిరంగా అభివృద్ధి చేయాలంటే దీర్ఘకాలిక ప్రణాళిక అవసరం. ప్రభుత్వాలు మారినా, అభివృద్ధి పనులు ఆగకుండా ఉండాలంటే, ప్రైవేట్ భాగస్వామ్యంతో పీపీపీ మోడ్‌లో అమలు చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. ఈ విధానం ద్వారా ప్రాజెక్టులకు పెట్టుబడిదారులు వస్తే, వారికి తగిన ఆదాయ మార్గాలు, లాంగ్‌టర్మ్ లీజులు కల్పించాలన్న దిశగా ప్రణాళిక రూపొందిస్తున్నారన్నారు. మానససరోవర్‌ను సిటీలోనే ఉన్న ఒక ఆహ్లాదకరమైన పర్యాటక గమ్యంగా, పర్యావరణ దృష్టికోణంలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని, బంగారు కుటుంబాల మాదిరిగా దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తిచేశారు.

నేడు తిరునాళ్ల

విశాలాంధ్ర-యడ్లపాడు : యడ్లపాడు మండలం బోయపాలెం గ్రామం వద్ద 16వ నెంబర్ జాతీయ రహదారి ప్రక్కనే వేంచేసి వున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి 33వ తిరుణాల ఈ నెల రెండవ తేదీ శనివారం నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు పరాంకుశం హనుమా చార్యులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీమత్ అద్దంకి తరుమల శ్రీనివాస నృశింతహ తాతాచార్యులు అయ్యంగార్ల పర్యవేక్షణలో శ్రీ సీతారామ స్వామి వారి శాంతి కళ్యాణ మహోత్సవం దివ్య వైఖాన సాగమోక్త ప్రకారముగా శ్రీ ఆగమపండిట్ పరాంకుశం రంగాచార్యులు, ప్రధానార్చకులు పరాంకుశం హనుమాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు వివరించారు. భారీ అన్నదానం చేయనున్నట్లు తెలిపారు.

నేడే అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ ప్రారంభం

విశాలాంధ్ర-దుర్గి : ప్రకాశం జిల్లా దర్శి మండలం వీరాయపాలెంలో శనివారం అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. దీంతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ కార్యక్రమాన్ని కూటమి నాయకులు ప్రారంభించనున్నట్లు మండల వ్యవసాయాధికారి వై.అమీర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. మండలంలో 7,761 మంది రైతులు లబ్ధి పొందనున్నారు. రూ.5,43,27,000 నిధులు వారి ఖాతాలో ప్రభుత్వం నేరుగా జమ చేయనుందని ఆయన తెలిపారు.

పాఠశాలలకు స్టీల్ గ్లాసుల అందజేత

విశాలాంధ్ర-దాచేపల్లి : గ్రామీణ మండలంలోని ముత్యాలంపాడు ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు శుక్రవారం దాతలు స్టీల్ గ్లాసులు అందజేశారు. మర్రెడ్ల మట్టారెడ్డి, వెంకమ్మ దంపతులు రూ.5 వేలు వెచ్చించి 125 స్టీల్ గ్లాసులు ఇచ్చారు. వాటిని విద్యార్థులు రాగి జావ తాగడానికి ఉపయోగించనున్నారు. దాంతో ఉపాధ్యాయులు దాతలను ఘనంగా సన్మానించారు. అదేవిదంగా గతేడాది కూడా వీరి కుటుంబసభ్యులు రూ.5 వేలతో స్టీల్ ప్లేట్లు ఇచ్చారు. వాటిని విద్యార్ధులు మధ్యాహ్నం పూట భోజనం చేయడానికి ఉపయోగిస్తున్నారు.

వైసీపీ పాలనలో పెన్షన్ కట్.. కూటమి పాలనలో మంజూరు : షేక్ ఫాతిమున్

విశాలాంధ్ర-మాచర్ల: అర్హత ఉన్నా ఐదేళ్ల పాటు పెన్షన్ ఇవ్వలేదని ఇప్పుడు సీఎం చంద్రబాబు ప్రభుత్వంలో తిరిగి పెన్షన్ మంజూరు చేశారని పట్టణంలోని 26వ వార్డుకు చెందిన 75 ఏళ్ల వృద్ధురాలు షేక్ ఫాతిమూన్ తెలిపారు. ఫాతిమున్ మాట్లాడుతూ తన కుమారుడు షేక్ జానీ 26వ వార్డు కౌన్సిలర్ గా 2019 ముందు పని చేశాడని, ఆ తర్వాత వైసిపి ప్రభుత్వం వచ్చిందన్నారు. ఆ ప్రభుత్వంలో తనకు పెన్షన్ పొందే అర్హత కలిగి ఉన్నా, జాబితాలో నుండి తన పేరును తొలగించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో మాత్రమే పార్టీల పట్టింపు ఉంటుని, ఆ తర్వాత పేద ప్రజలపై వివక్షత చూపరాదన్నారు. ఏ ప్రభుత్వమైనా ప్రజా తీర్పుకు తలవంచాలని, కానీ వైసీపీ పాలనలో అది జరగలేదన్నారు. నిస్వార్థ పాలనకు చంద్రబాబు పాలన అద్దం పడుతుందని ఆమె అన్నారు. శుక్రవారం ఆమె మున్సిపల్ చైర్మన్ షేక్ మధార్ సాహెబ్, కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు చేతుల మీదుగా జండా చెట్టు సచివాలయంలో రూ.4 వేలు పెన్షన్ డబ్బులు తీసుకొని ఆమె ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ అన్వర్, షేక్ సుభాని, షేక్ దస్తగిరి, ముజాకేర్ మణికంఠ, షేక్ అబ్దుల్ రసూల్, ఖాజా, షేక్ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణ రక్షణపై అవగాహన అభినందనీయం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: చిన్ననాటి నుండే విద్యార్థులకు ప్రయోగాత్మకంగా ఆపద సమయంలో వ్యక్తి ప్రాణాలను రక్షించే సీపీఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన భాష్యం యాజమాన్యం కృషి ఎంతో అభినందనీయమని గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి అన్నారు. శుక్రవారం స్థానిక భాష్యం మెయిన్ క్యాంపస్ లో భాష్యం విద్యాసంస్థల సహకారంతో ప్రాజెక్ట్ హార్ట్ ఇండియా ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్యనందించడమే కాకుండా ఇటువంటి కార్యక్రమాల నిర్వహణ ద్వారా వారిలో ఆచరణాత్మక జ్ఞానం అలవడుతుందన్నారు. ప్రాజెక్ట్ హార్ట్ ఇండియా ఫౌండర్ అండ్ హానరరీ అడ్వైజర్ డాక్టర్ వేమూరి మూర్తి వీడియో సందేశం ద్వారా ప్రాణరక్షణ ప్రక్రియలో సిపిఆర్ ప్రాముఖ్యతను విద్యార్థినీ, విద్యార్థులకు వివరించారు. ప్రాజెక్ట్ హార్ట్ ఇండియా కో-ఫౌండర్, ప్రోగ్రాం డైరెక్టర్ అండ్ తెలంగాణ రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ రమక మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రప్రథమంగా భాష్యం విద్యా సంస్థల సహకారంతో ఈ కార్యక్రమాన్ని భాష్యం విద్యాసంస్థలలో లాంఛనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కార్డియాక్ అరెస్ట్ సంభవించినప్పుడు సిపిఆర్ ద్వారా వ్యక్తి ప్రాణాలను ఎలా కాపాడాలో ప్రయోగాత్మకంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రాజెక్ట్ హార్ట్ ఇండియా ఇటువంటి కార్యక్రమాల ద్వారా ఆపద సమయంలో వ్యక్తి ప్రాణాలను ఎలా రక్షించాలో అవగాహన కల్పించడం ముదావహమన్నారు. గుంటూరు జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి మాట్లాడుతూ ప్రాజెక్ట్ హార్ట్ ఇండియా సిపిఆర్ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ ప్రాజెక్ట్ హార్ట్ ఇండియా సంస్థతో అనుసంధానమై భాష్యం విద్యాసంస్థలలో 5 వేల మంది విద్యార్థులకు 10 రోజుల పాటు బ్యాచ్‌ల వారీగా సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అతిథుల చేతులమీదుగా సిపిఆర్ పై అవగాహన కరపత్రాలను ఆవిష్కరించారు. తొలుత పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల సరేంద్రకుమార్, అతిథుల చేతులమీదుగా జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. కార్యక్రమానికి భాష్యం మెడెక్స్ ప్రిన్సిపాల్ హరిబాబు స్వాగతం పలికారు. అనంతరం అతిథులను భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ చేతులమీదుగా దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ భాష్యం హనుమంతరావు, ప్రాజెక్ట్ హార్ట్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ కొడాలి లావణ్య, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.